News Daily
ఎడిటర్ :
B. ఉపేందర్
cknews7484@gmail.com
Visit in : www.cknewstv.in

# CK NEWS
చంద్రకాంత్
తెలుగు దినపత్రిక

Website cknewstv.in

సంపుటి : 01 | సంచిక :334 | ఖమ్మం | శనివారం,జనవరి 13, 2024 | CK NEWS | పేజీలు : 08

Hyderabad, Karimnagar, Khammam, Nalgonda, Nizamabad, Warangal, Mahabubnagar. Rangareddy, Medak, Adilabad

## సంక్రాంతి కోసం ఏపీకి.. టోల్‌ప్లాజాల వద్ద వాహనాల బారులు..



నల్గొండ: హైదరాబాద్ -విజయవాడ 65వ జాతీయ రహదారిపై సంక్రాంతి పండుగకు ఏపీకి వెళ్లే వాహనాల రద్దీ పెరిగింది. హైదరాబాద్ -విజయవాడ 65 వ జాతీయ రహదారిపై చౌటుప్పల్ పంతంగి, కేతేపల్లి కోర్లపహాడ్ టోల్ ప్లాజాల వద్ద వాహనాల బారులు తీరాయి. అద్దంకి -నార్కట్ పల్లి హైవే పై మాడ్గుల పల్లి టోల్ ప్లాజా, బీబీ నగర్ గూడూరు టోల్ ప్లాజాల వద్ద వాహనాల రద్దీ పెరిగింది. ఫాస్టాగ్ కారణంగా తొందరగా వెళ్తున్నాయి.

## ప్లాస్టిక్ వాడొద్దు

మంత్రి కొండా సురేఖ వీడియో సందేశం



సీకే న్యూస్ హైదరాబాద్ :భవిష్యత్ తరాలకు నివాసయోగ్యమైన పరిసరాలను అందించటం మన అందరి బాధ్యత అని అటవీ పర్యావరణ, దేవాదాయ శాఖ మంత్రి కొండా సురేఖ అన్నారు. పచ్చదనం పెంపునకు ఎంతగా ప్రాధాన్యతను ఇస్తున్నామో, నిత్య జీవితంలో ప్లాస్టిక్ వాడకాన్ని కూడా వీలైనంతగా తగ్గించాలని ఆమె విజ్ఞప్తి చేశారు. సింగిల్ యూజ్ ప్లాస్టిక్ వల్ల అనేక అనర్థాలు

వివరాలు 2లో..

# లబ్ధిదారుల ఎంపిక గ్రామంలోనే

- ప్రజాపాలన దరఖాస్తుల పరిశీలన తర్వాత గ్రామాలకే జాబితాలు
- పంచాయతీ కార్యాలయాల్లో జాబితా ప్రదర్శన.. గ్రామ సభల్లోనూ పెట్టే యోచనలో సర్కారు
- అనర్హులుంటే అక్కడికక్కడే తొలగింపు.. అర్హులకు చోటు దక్కకుంటే వెంటనే చేర్చేలా కసరత్తు



సీకే న్యూస్ హైదరాబాద్ : 'ప్రజాపాలన' ద్వారా ఐదు గ్యారెంటీల అమలుకు గ్రామసభల్లో దరఖాస్తులు స్వీకరించిన సర్కారు.. అదే గ్రామ సభల ద్వారా లబ్ధిదారుల ఎంపిక చేపట్టాలని భావిస్తోంది. వచ్చిన దరఖాస్తులను కంప్యూటరీకరించి, ప్రభుత్వ స్థాయిలో పరిశీలన చేశాక.. తుది లబ్ధిదారుల జాబితాను మళ్లీ గ్రామాలకే పంపించాలని నిర్ణయించింది. గ్రామ పంచాయతీ కార్యాలయాల్లో లబ్ధిదారుల జాబితాను ప్రదర్శించడం, అసరమైతే గ్రామ సభలనుమళ్లీ నిర్వహించి అక్కడే జాబితాను ప్రవేశపెట్టాలని యోచిస్తోంది. తద్వారా దరఖాస్తు ప్రక్రియ చేపట్టిన చోటే.. లబ్ధిదారుల ఎంపిక కూడా జరగనుంది. డిసెంబరు 28 నుంచి జనవరి 6 వరకు రాష్ట్ర వ్యాప్తంగా గ్రామ పంచాయతీలు, మునిసిపాలిటీలు, పట్టణాల్లో ప్రజాపాలన కార్యక్రమాన్ని ప్రభుత్వం నిర్వహించిన విషయం తెలిసిందే. ఇందులో భాగంగా మహాలక్ష్మి, ఇందిరమ్మ ఇల్లు, గృహజ్యోతి, రైతు భరోసా, చేయూత పథకాలకు దరఖాస్తులను స్వీకరించింది. ఈ మేరకు రాష్ట్రంలోని 16,392 గ్రామపంచాయితీలు, 710 మున్సిపల్ వార్డుల నుంచి మొత్తం1,25,84,383 దరఖాస్తులు వచ్చాయి. వీటిలో ఐదు గ్యారెంటీల

వివరాలు 2లో..



## టీఎస్‌పీఎస్సీ ఛైర్మన్, సభ్యుల నియామకానికి నోటిఫికేషన్ విడుదల

- పాతవారి రాజీనామాలు గవర్నర్ ఆమోదించిన రెండో రోజే జారీ
- దరఖాస్తులకు ఆరు రోజులే సమయం.. ఈ నెల 18 తుది గడువు
- వెంటనే పరిశీలన.. నెలాఖరులోపు కొత్త బోర్డు ఏర్పాటు
- ఛైర్మన్‌తోపాటు 10 మంది సభ్యులను నియమించనున్న సర్కారు
- వెంటనే గ్రూప్స్ పరీక్షలు, ఇతర ఖాళీల భర్తీపై నిర్ణయం
- టీఎస్‌పీఎస్సీ మరో సభ్యురాలు సుమిత్రా ఆనంద్ రాజీనామా

సీకే న్యూస్ హైదరాబాద్ : రాష్ట్ర ప్రభుత్వం చెప్పినట్లుగానే.. తెలంగాణ పబ్లిక్ సర్వీస్ కమిషన్ (టీఎసపీఎస్సీ) విషయంలో వేగంగా అడుగులు వేస్తోంది. బోర్డు చైర్మన్, సభ్యుల రాజీనామాలను గవర్నర్ ఆమోదించిన వెంటనే ఆ ఖాళీల భర్తీకి శుక్రవారం నోటిఫికేషన్ జారీ చేసింది. ఈ నెల 18 వరకు దరఖాస్తు చేసుకోవాల్సిందిగా నోటిఫికేషన్‌లో పేర్కొంది. దరఖాస్తుల స్వీకరణకు ఆరు రోజులు మాత్రమే సమయం ఇచ్చింది. అంతేకాదు.. దరఖాస్తులు వచ్చిన వెంటనే పరిశీలించి సత్వరమే కొత్త చైర్మన్‌ను, సభ్యులను ఖరారు చేయనుంది. మొత్తంగా ఈ నెలాఖరులోపే టీఎసపీఎస్సీ కొత్త బోర్డు కొలువుదీరేలా చర్యలు తీసుకుంటోంది. ఆ వెంటనే ఉద్యోగ నియామక నోటిఫికేషన్ల ప్రక్రియ కూడా ప్రారంభించడంపై దృష్టి పెట్టాలని కొత్త బోర్డుకు నిర్దేశించనుంది.

వివరాలు 2లో..

### దేశంలోనే అత్యంత పొడవైన

## 'అటల్ సేతు' సముద్ర వంతెనను ప్రారంభించిన ప్రధాని మోదీ

ముంబయి, నవీ ముంబయి మధ్య వంతెన

అటల్ సేతుగా నామకరణం

వివరాలు 2లో..

బ్రిడ్జి పొడవు 21.8 కిలోమీటర్లు... సముద్రంపైనే 16.5 కిలోమీటర్ల వంతెన

17,840 కోట్ల వ్యయంతో భారీ వంతెన

జాతికి అంకితం చేసిన ప్రధాని మోదీ



సీకే న్యూస్ హైదరాబాద్ : ప్రధానమంత్రి నరేంద్ర మోదీ మహా రాష్ట్రలో పర్యటించారు. ముంబయిలో నిర్మించిన అత్యంత పొడవైన సముద్ర వంతెన అటల్ సేతును ప్రారంభించా రు. ఈ భారీ ప్రాజెక్టును లాంఛనంగా జాతికి అంకితం చేశారు. అనంతరం ఆ వంతెనపై కొద్దిదూరం నడిచారు. వంతెనకు సంబంధించి ఏర్పాటు చేసిన ఫొటో ప్రదర్శనను తిలకించా రు. ఈ కార్యక్రమంలో మహారాష్ట్ర ముఖ్యమంత్రి

## ప్రాంతాల వారీగా వైసీపీ క్యాడర్ తో సీఎం జగన్ సమావేశాలు...

# విశాఖలో తొలి సమావేశం

ఏపీలో ఊపందుకున్న ఎన్నికల కోలాహలం

అభ్యర్థుల ఎంపికలో వైసీపీ బిజీ

ప్రజల్లోకి వెళ్లడంలో టీడీపీ దూకుడు

జనవరి 25 నుంచి పార్టీ శ్రేణులతో సీఎం జగన్ సమావేశాలు

వివరాలు 2లో..



సీకే న్యూస్ హైదరాబాద్ :ఏపీలో ఇంకా ఎన్నికల షెడ్యూల్ రాక ముందే వేడి రాజుకుంది. ప్రస్తుతం ప్రధా న పార్టీల దృష్టి అంతా గెలుపు గుర్రాల వంటి అభ్యర్థుల ను ఎంపిక చేసుకోవడం, ప్రజలను తమవైపు తిప్పుకోవడంపైనే ఉంది. ఈ విషయంలో అధికార వైసీపీ, విపక్ష టీడీపీ తమదైన పంథాలో ముం దుకు వెళుతున్నాయి. కాగా, రాష్ట్రం లోని వివిధ ప్రాంతాల వైసీపీ క్యాడర్ తో సీఎం జగన్ సమావేశాలు నిర్వహించ నున్నారు. దీనిపై వైసీపీ



## రైల్వే నెట్ వర్క్ శరవేగంగా కొనసాగుతోంది..

### కొత్త టెక్నాలజీతో ముందుకు వెళ్తున్నాం

- రాబోయే రోజుల్లో భారతీయ రైల్వే ప్రపంచంలోనే నెంబర్ వన్‌గా నిలుస్తుందని ఆశాభావం
- మోదీ నేతృత్వంలో దేశవ్యాప్తంగా రైల్వే వ్యవస్థ అభివృద్ధి చెందిందన్న కిషన్ రెడ్డి
- సెమీ హైస్పీడ్ రైళ్లను ప్రపంచంలో మొదటిసారి స్వదేశీ టెక్నాలజీతో నడిపామని వెల్లడి

సీకే న్యూస్ హైదరాబాద్ : భారత్‌లో రైల్వే నెట్ వర్క్ శరవేగంగా కొనసాగుతోం దని... కొత్త టెక్నాలజీతో ముందుకు వెళ్తోందని కేంద్రమంత్రి కిషన్ రెడ్డి అన్నారు. శుక్రవారం ఆయన విజయవాడలో రైల్వే ప్రాజెక్టులు, అభివృద్ధి పనులను పరిశీలించారు.

వివరాలు 2లో..

# రైల్వే నెట్ వర్క్ శరవేగంగా కొనసాగుతోంది.. కొత్త టెక్నాలజీతో ముందుకు వెళ్తున్నాం

- మొదటి పేజీ తరువాయి

ఈ సందర్భంగా మాట్లాడుతూ... గత తొమ్మిదేళ్లలో రైల్వే బడ్జెట్ పెరిగి, రైల్వే నెట్ వర్క్ విస్తరించిందన్నారు. ప్రయాణికుల సంఖ్య... వస్తు రవాణా కూడా పెరిగాయన్నారు. ఈ క్రమంలో వందే భారత్ రైళ్లను ప్రారంభించామన్నారు. ప్రస్తుతం మన రైల్వే ప్రపంచంలో నాలుగో స్థానంలో ఉందని... రాబోయే రోజుల్లో భారతీయ రైల్వే ప్రపంచంలోనే నంబర్ వన్‌గా నిలుస్తుందని ఆశాభావం వ్యక్తం చేశారు. దీనిని దృష్టిలో పెట్టుకునే తాము కృషి చేస్తున్నామన్నారు. ప్రధాని నరేంద్ర మోదీ నేతృతంలో దేశవ్యాప్తంగా రైల్వే వ్యవస్థ ఎంతో అభివృద్ధి చెందిందన్నారు. రైల్వేకు అత్యంత ప్రాధాన్యత నిచ్చి.. వేల కోట్లతో ప్రాజెక్టులు పూర్తి చేసినట్లు తెలిపారు. జనరల్ బడ్జెట్‌లో రైల్వేను విలీనం చేసి... ఆర్థికపరమైన సహకారం అందిస్తున్నట్లు తెలిపారు. రైల్వే మన దేశ సమగ్రతకు అద్దం పడుతోందన్నారు. అన్ని రైల్వే స్టేషన్లను ఆధునికీకరించి.. కొత్త హంగులతో తీర్చిదిద్దుతున్నామన్నారు. 508 రైల్వే స్టేషన్లను అమృత్ పథకంలో భాగంగా అభివృద్ధి చేసేందుకు మోదీ భూమి పూజ చేశారని గుర్తు చేశారు. ప్రధాని ఒకేరోజు ఇన్ని పనులు ప్రారంభించడం గిన్నిస్ రికార్డ్ అన్నారు. ఈ పనుల కోసం 25 వేల కోట్లు కేంద్రం ఖర్చు చేస్తోందన్నారు. సెమీ హైస్పీడ్ రైళ్లను ప్రపంచంలో మొదటిసారిగా స్వదేశీ టెక్నాలజీతో మనం నడిపామని... కొంతమంది మూరు?లు ఈ ప్రక్రియను అవమానించారనీ, వక్రీకరించారని మండిపడ్డారు. వాటిని అధిగమించి వందే భారత్ రైళ్లు నేడు అద్భుతంగా నడుస్తున్నాయన్నారు. గంటకు వంద కిలోమీటర్ల వేగంతో వెళ్లే విధంగా భద్రత, సౌకర్యాలతో రైళ్లు నడుస్తున్నాయని... వందేభారత్‌తో హైదరాబాద్, విజయవాడ, తిరుపతి, చెన్నై, విశాఖకు కనెక్టివిటీ చేశామని తెలిపారు. మోదీ హయాంలో 85,434 కిమీ రైల్వే నెట్ వర్క్ కొత్తగా ఏర్పాటు చేశామన్నారు. ఇది జర్మనీలో ఉన్న పూర్తి రైల్వే నెట్ వర్క్‌కు సమానమని తెలిపారు. యూపీఏ హయాంలో 2004లో రైల్వే బడ్జెట్ 8 వేల కోట్లుగా ఉండగా... 2014లో 29 వేల కోట్లు మాత్రమే అన్నారు. మోదీ అధికారంలోకి వచ్చాక ఇప్పుడు 2.40 లక్షల కోట్లకు బడ్జెట్ పెరిగిందన్నారు. రైల్వే ట్రాక్ నిర్మాణం కూడా 70 శాతం పెరిగిందన్నారు. కేంద్రం ఇప్పటి వరకు 38,650 కోట్లు కేవలం రైల్వే విద్యుద్దీకరణ కోసం ఖర్చు చేసిందన్నారు. ప్రజలకు మరింత మెరుగైన సౌకర్యాలు, వసతులు కల్పించడంపై బీజేపీ దృష్టి సారించిందన్నారు.

# టీఎస్‌పీఎస్సీ చైర్మన్, సభ్యుల నియామకానికి నోటిఫికేషన్ విడుదల

- మొదటి పేజీ తరువాయి

తద్వారా ఈ విషయంపై తాము ఎంత సీరియస్‌గా దృష్టి పెట్టామన్నది ప్రభుత్వం స్పష్టం చేయనుంది. కొత్త కమిటీ ఏర్పడిన వెంటనే తొలుత గ్రూప్స్ పరీక్షలపై టీఎసపీఎస్సీ దృష్టి పెట్టేలా ప్రభుత్వం మార్గనిర్దేశం చేయనుందని సమాచారం. తెలంగాణ రాష్ట్రం ఏర్పడ్డ తర్వాత గ్రూప్-1 పోస్టుల భర్తీ కోసం గతంలో రెండుసార్లు పరీక్ష నిర్వహించినా అవి రద్దయిన విషయం తెలిసిందే. ఒకసారి పేపర్ లీకేజీతో రద్దు కాగా, మరోసారి బయోమెట్రిక్ తీసుకోని కారణంగా హైకోర్టు రద్దు చేసింది. దీనిపై అప్పటి కమిషన్ సుప్రీంకోర్టుకు వెళ్లింది. దీంతో న్యాయస్థానం తీర్పు అనంతరం దీనిపై నిర్ణయం తీసుకోనున్నారు.

### గ్రూప్-2పైనా సత్వరమే నిర్ణయం..

గ్రూప్-2 పరీక్ష విషయంలోనూ కొత్త బోర్డు ఏర్పాటయ్యాక వేగంగా నిర్ణయం తీసుకునే అవకాశముంది. షెడ్యూలు ప్రకారం గ్రూప్-2 పరీక్ష ఈ నెల 6, 7 తేదీల్లో జరగాల్సి ఉండగా.. పేపర్ లీకేజీ ఆరోపణలతో అప్రతిష్ఠపాలైన పాత బోర్డుతో నిర్వహించకూడదని ప్రభుత్వం నిర్ణయించింది. కొత్త బోర్డులోనే నిర్వహిస్తామని ప్రకటించింది. అయితే గత ప్రభుత్వం 783 పోస్టులకు నోటిఫికేషన్ ఇవ్వగా.. ఇప్పుడు దానికి అనుబంధంగా మరో నోటిఫికేషన్ ఇచ్చి అదనపు పోస్టులకూ దరఖాస్తులు ఆహ్వానించే అవకాశం ఉందని సమాచారం. ఇక టీఎసపీఎస్సీ చరిత్రలో ఎన్నడూ లేనివిధంగా గత ప్రభుత్వం తొలిసారి గ్రూప్-3 పరీక్షల నోటిఫికేషన్‌ను విడుదల చేసింది. ఇందులో 1365 ఉద్యోగాలను భర్తీ చేస్తామని 2022 డిసెంబరులో విడుదల చేసిన నోటిఫికేషన్‌లో పేర్కొంది. ఈ ఉద్యోగాలకు 2023 ఫిబ్రవరి 23తో దరఖాస్తుల గడువు పూర్తయింది. వేలాదిమంది దరఖాస్తు చేసుకున్నారు. దీనిపైనా కొత్త ప్రభుత్వం వెంటనే నిర్ణయం తీసుకునే అవకాశాలున్నాయి. ఇక గ్రూప్-4 కింద 8039 పోస్టులకు పరీక్షలు పూర్తయినా ఫలితాలను ఇంకా వెల్లడించలేదు. దీనిపై కూడా కొత్త కమిషన్ సత్వరమే నిర్ణయం తీసుకునే అవకాశముంది. గ్రూప్స్ పరీక్షల అనంతరం ఇతర పోస్టుల భర్తీలపైనా టీఎసపీఎస్సీ దృష్టి సారించనుంది.

### చైర్మన్, సభ్యుల దరఖాస్తుకు ఇవీ అర్హతలు

టీఎసపీఎస్సీ బోర్డులో చైర్మన్‌తోపాటు 10 మంది సభ్యులను నియమించనున్నట్లు నోటిఫికేషన్‌లో ప్రభుత్వం పేర్కొంది. దరఖాస్తు చేసుకునేవారికి ఉండాల్సిన అర్హతలను కూడా తెలిపింది. బోర్డులో సగం మంది సభ్యులను ఐఏఎస్, ఐపీఎస్ లాంటి అఖిలభారత సర్వీసుల్లో పనిచేసినవారు, రాష్ట్రంలో ఉన్నతస్థాయిలో పనిచేసిన వారితో భర్తీ చేయనున్నారు. మరో సగం మందిని న్యాయ, సైన్స్ అండ్ టెక్నాలజీ, సోషల్ సైన్స్, అకాడమిక్స్ రంగాల్లో నిష్ణాతులను నియమించనున్నారు. కొత్తగా ఎంపికైనవారు ఆయా పోస్టుల్లో ఆరేళ్లపాటు కొనసాగనున్నారు. ఇదిలా ఉండగా.. టీఎసపీఎస్సీ మరో సభ్యురాలు సుమిత్రా ఆనంద్ శుక్రవారం రాజీనామా చేశారు. గవర్నర్ తమిళిసై సౌందరరాజన్‌కు తన రాజీనామా లేఖను పంపించారు. గత పాలకవర్గంలో చైర్మన్‌తోపాటు ఆరుగురు సభ్యులు ఉండగా.. ఇప్పటివరకు చైర్మన్‌తోపాటు ఐదుగురు సభ్యులు రాజీనామా చేసినట్లయింది. మరో సభ్యురాలు కోట్ల అరుణకుమారి ఇంకా కొనసాగుతున్నారు.

# మాయామశ్చీంద్ర! .. సర్కారీ దఫ్తర్ల నుంచి ఫైళ్లు మాయం

**ధరణిలో కరస్పాండెన్స్ కాగితాల్లేవ్!**
**నీటిపారుదలశాఖలోనూ అదే తీరు**
**సీనియర్ ఐఏఎస్ ల మెడకు ఉచ్చు**
**లేదంటే కిందివారే బలిపశువులు**
**అక్రమాలు బయటపడతాయనేనా?**
**మొన్న తలసాని ఆఫీసు నుంచి**
**సబిత కార్యాలయం నుంచి అదే తీరు**
**సీరియస్ గా పరిగణిస్తున్నరాష్ట్ర ప్రభుత్వం**



హైదరాబాద్: అక్రమాల పుట్ట పగులుతుందనే భయం గత ప్రభుత్వంలో కీలకంగా పనిచేసిన వారిని వెంటాడుతోంది. ఇందుకోసం వాళ్లంతా ఆధారాలు మాయం చేసే పనిలో పడ్డారు. కాంగ్రెస్ ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన నాటి నుంచి కొందరు ఫైళ్లుమాయం చేయడమే పనిగా పెట్టుకున్నారు. సర్కారు చేసిన తప్పిదాలు, రూల్స్ కు విరుద్ధంగా తీసుకున్న నిర్ణయాలు సీనియర్ ఐఏఎస్ అధికారుల మెడకు చుట్టుకుంటున్నాయి. కొందరు తెలివిగా సైడ్ అయిపోతూ కిందివారిని బలిపశువులను చేసేందుకు ప్రయత్నిస్తున్నారని తెలుస్తోంది. నిన్న జరిగిన ధరణిలో పెద్దస్థాయిలో జరిగిన లావాదేవీలకు సంబంధించిన కీలక పత్రాలు మాయమైనట్టు తెలుస్తోంది. వందల ఎకరాల్లో క్లియరెన్స్ ఇచ్చిన కేసుల్లో, కరస్పాండెన్స్ కాగితాలు లేకుండా కుట్ర చేస్తున్నట్లు సమాచారం. అక్రమాలు బయటపడకుండా, తాము ఇరుక్కోకుండా ఆఫీసర్లు ఇలాంటి చర్యలకు పాల్పడుతున్నారనేది చర్చనీయాంశంగా మారింది. కింది స్థాయి సిబ్బంది, ధరణి ఆపరేటర్ల పై నెపం పెట్టి తప్పించుకోవాలని చూస్తున్నట్టు రెవెన్యూ శాఖలో చర్చ నడుస్తోంది. ధరణి అక్రమాలపై అప్పటి సీనియర్ ఐఏఎస్ అధికారులపైనా ఆరోపణలు వచ్చాయి. పోర్టల్ రూపకల్పన నుంచి భూముల అక్రమ బదలాయింపు వరకు వాళ్లు కీలకంగా వ్యవహరించారని ఆరోపణలు వచ్చాయి. మొన్నటి వరకు అందులో కొందరు కీలక స్థానాల్లో కొనసాగారు. వాళ్లు గత ప్రభుత్వ హయాంలో రూ.వేల కోట్ల విలువైన ప్రభుత్వ భూములను సరైన ఆర్డర్లు లేకపోయినా, దొడ్డిదారిన ప్రైవేటు వ్యక్తులకు, కంపెనీలకు కట్టబెట్టారనే విమర్శలున్నాయి. కాళేశ్వరం ప్రాజెక్టు నిర్మాణంలో అక్రమాలకు జ్యుడిషియల్ ఎంక్వైరీకి సర్కారు సిద్ధమవుతున్న తరుణంలో విజిలెన్స్ అండ్ ఎన్ ఫోర్స్ మెంట్ శాఖ ఎంట్రీ ఇచ్చింది. 12 చోట్ల ఏకకాలంలో సోదాలు నిర్వహించి ఫైళ్లను స్వాధీనం చేసుకుంది. అందులో కీలక ఫైళ్లు మాయమైనట్టు అధికారులు చెబుతున్నారు.

### గొర్రెల అవినీతి బయటపడ్తుందనా?

ముఖ్యమంత్రిగా రేవంత్ రెడ్డి ప్రమాణం చేసిన మర్నాడే మాజీ మంత్రి తలసాని శ్రీనివాస్ యాదవ్ ఓఎస్డీ కల్యాణ్.. పశు సంవర్ధక శాఖలోని ఫైళ్లను చించేశారు. అది కాస్తా సిబ్బంది, మీడియా కంట పడడంతో కవర్ చేసే ప్రయత్నం చేశారు. ఫైళ్లను ఎందుకు చించేస్తున్నారని ప్రశ్నిస్తే బీరువాలో పెట్టిన ఫైళ్లను ఎలుకలు కొడుతున్నాయని, అందుకే చించేస్తున్నామని, కొన్నింటిని తరలిస్తున్నామని పొంతనలేని సమాధానాలు చెప్పారు. గొర్రెల పంపిణీ వ్యవహారంలో కోట్ల రూపాయల అవినీతి జరిగిందని గతంలో ఆరోపణలు వచ్చాయి. ఈ నేపథ్యంలోనే కొత్త ప్రభుత్వంలో వాటిపై విచారణ జరిపి ఫైళ్లను బయటకు తీస్తే.. అవినీతి బాగోతం బయటపడుతుందనే ఫైళ్లను చించేశారనే ఆరోపణలున్నాయి.

### విద్యాశాఖలోనూ ఫైళ్లు మాయం

విద్యాశాఖలోనూ కీలక ఫైళ్లను మాయం చేసే ప్రయత్నం జరిగింది. బషీర్?బాగ్?లోని విద్యా పరిశోధన శిక్షణా సంస్థ ఆఫీస్?లో ఉద్యోగులే ఫైళ్లు, సామగ్రిని తీసుకెళ్లే ప్రయత్నం చేశారు. ఓ ఉద్యోగి సమాచారంతో మీడియా అక్కడకు చేరుకోగా వాళ్లు కాస్తా పరారయ్యారు. గతంలో ఇదే బిల్డింగ్?లో మాజీ మంత్రి సబితా ఇంద్రారెడ్డి ఆఫీసు ఉండడం గమనార్హం. ఉద్యోగులే సామగ్రిని తరలించడం, మీడియా అడగడంతో అక్కడి నుంచి పారిపోవడం తీవ్ర అనుమానాలకు తావిచ్చింది.

# దేశంలోనే అత్యంత పొడవైన 'అటల్ సేతు' సముద్ర వంతెనను ప్రారంభించిన ప్రధాని మోదీ

- మొదటి పేజీ తరువాయి

ఏక్ నాథ్ షిండే, డిప్యూటీ సీఎం దేవేంద్ర ఫడ్నవీస్ కూడా పాల్గొన్నారు.

ముంబయి, నవీ ముంబయి ప్రాంతాలను కలుపుతూ సముద్రం మీదుగా సాగిపోయే ఈ వంతెన పొడవు 21.8 కిలోమీటర్లు. ఈ వంతెన సముద్రంపై 16.5 కిలోమీటర్లు ఉంటుంది. ఈ వంతెన నిర్మాణంతో ముంబయి, నవీ ముంబయిల మధ్య ప్రయాణ దూరం 20 నిమిషాలకు తగ్గనుంది. మాజీ ప్రధాని అటల్ బిహారీ వాజ్ పేయి గౌరవార్థం ఈ వంతెనకు అటల్ సేతు అని నామకరణం చేశారు. అటల్ సేతు నిర్మాణం 2016లో ప్రారంభమైంది. ఈ భారీ వంతెన నిర్మాణంలో పారిస్ లోని ప్రపంచ ప్రఖ్యాత ఈఫిల్ టవర్ లో వాడిన ఇనుము కంటే 17 రెట్లు అధికంగా ఇనుమును వినియోగించారు. అమెరికాలోని స్టాచ్యూ ఆఫ్ లిబర్టీ నిర్మాణానికి ఉపయోగించిన కాంక్రీట్ కంటే 6 రెట్లు అధికంగా కాంక్రీట్ ను వాడారు. ఈ వంతెన కోసం రూ.17,840 కోట్లు ఖర్చు చేశారు. కాగా, అటల్ సేతుపై భద్రత కోసం పటిష్ఠ చర్యలు తీసుకున్నారు. ఈ వంతెన పొడవునా 400 సీసీ టీవీ కెమెరాలు ఏర్పాటు చేశారు. వలస పక్షులైన ఫ్లెమింగోలకు ఇబ్బంది కలగకుండా, సౌండ్ బారియర్ టెక్నాలజీ వినియోగించారు.

# ప్రాంతాల వారీగా వైసీపీ క్యాడర్ తో సీఎం జగన్ సమావేశాలు... విశాఖలో తొలి సమావేశం

- మొదటి పేజీ తరువాయి

నాయకత్వం నుంచి పార్టీ శ్రేణులకు సమాచారం అందింది. రాష్ట్ర ముఖ్యమంత్రి, పార్టీ అధ్యక్షుడు జగన్ రాష్ట్రంలోని 5 ప్రాంతాల్లో మీటింగ్ లు నిర్వహించి, క్యాడర్ కు దిశానిర్దేశం చేయబోతున్నారని వైసీపీ వెల్లడించింది. 4 నుంచి 6 జిల్లాలను కలిపి ఒక సమావేశం నిర్వహిస్తారని తెలిపింది. పార్టీ సభ్యులందరినీ ఏకం చేసి, వారిలో చైతన్యం నింపుతూ రాబోయే ఎన్నికల్లో 175కి 175 సీట్లలో గెలిచేలా వారిని సంసిద్ధం చేయడమే ఈ సమావేశాల ప్రధాన లక్ష్యం అని వైసీపీ వివరించింది. ఈ ప్రాంతాల వారీ క్యాడర్ సమావేశాల్లో మొదటి సమావేశం జనవరి 25న విశాఖట్నంలోని భీమిలిలో జరగనుందని వెల్లడించింది. మిగిలిన నాలుగు ప్రాంతాల్లో జరిగే సమావేశాల తేదీలను త్వరలోనే ప్రకటిస్తామని వైసీపీ పేర్కొంది.

# లబ్ధిదారుల ఎంపిక గ్రామంలోనే

- మొదటి పేజీ తరువాయి

కోసం 1,05,91,636 దరఖాస్తులు రాగా, ఇతర పథకాల కోసం 19,92,747 దరఖాస్తులు ప్రభుత్వానికి అందాయి. వచ్చిన దరఖాస్తులన్నింటినీ ఆన్‌లైన్‌లో నమోదు చేసే ప్రక్రియ ప్రస్తుతం వేగంగా జరుగుతోంది. ఈ ప్రక్రియ పూర్తవగానే ఆయా పథకాలకు వచ్చిన దరఖాస్తులు ఎన్ని? వాటిలో అర్హులు ఎంతమంది? అనర్హులు ఎవరు? అనే విషయాలను క్షేత్ర స్థాయి పరిశీలన ద్వారా తేల్చి.. జాబితా రూపొందించనున్నారు. అనంతరం ఆయా జాబితాలను ఆయా గ్రామాలు, మునిసిపాలిటీలకు పంపనున్నారు. వాటిని ఆయా కార్యాలయాల్లో ప్రదర్శించడంతోపాటు గ్రామ, వార్డు స్థాయి సభల్లో పెట్టి చర్చించనున్నారు. ఆయా జాబితాల్లో అనర్హులు ఎవరైనా ఉన్నారన్న ఫిర్యాదులు అందితే.. ఆ పేర్లను అక్కడికక్కడే తొలగిస్తారు. జాబితాలో చోటు దక్కని అర్హులు ఎవరైనా ఉండి, అక్కడే చెప్పుకొంటే అక్కడికక్కడే వారి పేర్లను జాబితాలో చేర్చేలా కసరత్తు జరుగుతున్నట్లు తెలిసింది.

# ప్లాస్టిక్ వాడొద్దు...

- మొదటి పేజీ తరువాయి

ఉన్నాయని తెలిపారు.

సెక్రటేరియట్ కార్యాలయంతో పాటు, నివాసంలోనూ వీలైనంతగా సింగిల్ యూజ్ ప్లాస్టిక్ ను నియంత్రించేందుకు నిర్ణయించామన్నారు. ప్లాస్టిక్ బాటిల్స్ బదులుగా గ్లాస్ బాటిల్స్ లేదంటే స్టీల్ వస్తువుల వాడకాన్ని పెంచాలని సూచించారు. ఈ మేరకు మంత్రి కొండా సురేఖ ఒక వీడియో సందేశాన్ని విడుదల చేశారు.


# అమెజాన్ అడవుల్లో బయటపడిన ప్రాచీన నగరం



పలు దక్షిణ అమెరికా దేశాల పరిధిలో దాదాపు 55 లక్షల చదరపు కిలోమీటర్ల మేర విస్తరించి ఉండే మహారణ్యం అమెజాన్. ఈ వర్షారణ్యం అనేక జీవజాతులకు, ఆదిమ తెగలకు ఆవాసంగా ఉంది. అంతేకాదు, అనేక నాగరికతలు, సంస్కృతులకు పుట్టినిల్లుగానూ అమెజాన్ కు పేరుంది. కాగా, అమెజాన్ అడవిలో ఓ ప్రాచీన నగరం బయల్పడింది. ఇది 2,500 ఏళ్ల నాటి నగరం అని పురావస్తు శాస్త్రవేత్తలు అంచనా వేస్తున్నారు. ఇప్పటివరకు ఇది ఎవరి కంట పడకుండా ఉంది. తూర్పు ఈక్వెడార్ పరిధిలోని దట్టమైన అమెజాన్ వన సీమల్లో దీనిని గుర్తించారు. ఇళ్లు, భవనాలు, వీధులను కలుపుతూ నెట్వర్క్ రోడ్లు, కాలువలతో ఎంతో ప్రణాళికాబద్ధంగా ఆ నగరాన్ని నిర్మించినట్టు తెలుస్తోంది. ఆ రోజుల్లోనే అవి ఆధునిక నిర్మాణాలు అని చెప్పదగిన విధంగా ఆ కట్టడాలు ఉన్నాయి. ఫ్రాన్స్ కు చెందిన నేషనల్ సెంటర్ ఫర్ సైంటిఫిక్ రీసెర్చ్ సంస్థ ఈ ప్రాచీన నగరాన్ని వెలుగులోకి తీసుకువచ్చింది.

ఈ నగరం దాదాపు 1000 ఏళ్ల పాటు మనుగడ సాగించి, ఆపై క్రమంగా అంతరించిపోయినట్టు భావిస్తున్నారు. ఈ పురాతన నగరంలో ఎంతమంది జీవించారనేది కచ్చితంగా చెప్పలేకపోతున్నప్పటికీ... సుమారుగా 10 వేల మంది నుంచి లక్ష మంది వరకు జీవించి ఉంటారని శాస్త్రవేత్తలు అంచనా వేస్తున్నారు. అసలీ నగరాన్ని ఎలా కనుగొన్నారంటే... శాస్త్రవేత్తలు ఓ విమానంలో లేజర్ సెన్సర్లు ఉంచి అమెజాన్ అడవులపై దాదాపు 300 చదరపు కిలోమీటర్ల మేర శోధించారు. ఈ లేజర్ సెన్సర్లు సేకరించిన సమాచారంతో సమన్వయం చేసుకుంటూ తవ్వకాలు సాగించిన పురావస్తు పరిశోధకులు దట్టమైన అడవి కింద భాగంలో ఉన్న నగరాన్ని గుర్తించారు.

# వాజేడు జూనియర్ కళాశాలలో స్వామి వివేకానంద జయంతి



సీ కే న్యూస్ వాజేడు మండల ప్రతినిధి: షేక్ రహీమ్: స్వామి వివేకానంద 161 వ జయంతి సందర్భంగా ములుగు జిల్లా వాజేడు మండలంలో స్థానిక ప్రభుత్వ జూనియర్ కళాశాలలో ప్రధానా చార్యులు కె. విజయకుమార్ వివేకానంద చిత్రపటానికి పుష్పాంజలి అర్పించారు, దేశ సంస్కృతి రథసారధిగా, ప్రపంచ దేశాలకు మన దేశ సంస్కృతిఘనత చాటిన మహానుభావుడు వివేకానంద అని ఆయన అన్నారు, ఈ కార్యక్రమం లో,ఉపన్యాసకులు,

డా:అమ్మిన శ్రీనివాసరాజు, గజ్జి శ్రీనయ్య, వూరె అవంతి, ధూమాల నరసింగరావు, బోదెబోయిన ఆదిలక్ష్మి, భూక్యా రాజు, కాసాని రాజు, బత్తుల సుమన్, మేడిశెట్టి సంధ్య, గుగులోతు అనిత, చెలుమళ్ల స్వర్ణలత, విద్యార్థిని విద్యార్థులు పాల్గొన్నారు.

# మకర సంక్రాంతి శుభాకాంక్షలు.....

సికే న్యూస్ యాదాద్రి భువనగిరి జిల్లా ప్రతినిధి (సంపత్) జనవరి 12 :ముంగిళ్ళలో శాంతి సుమాల పరిమళంతో రంగవల్లుల హారం మకర సంక్రాంతికి స్వాగతం పలుకుగా సంక్రాంతి లక్ష్మి ముంగిట్లోకి వచ్చింది..!



కోడి కూతకు ముందే లేచి ముద్ద మనోహర ముద్దుగుమ్మలు గొబ్బెమ్మలతో మకర సంక్రాంతికి స్వాగతం పలుకగా సంక్రాంతి లక్ష్మి ముంగిట్లోకి వచ్చింది..!

తూర్పు తెరపై బాలభానుడు అరుదెంచక ముందే డూ డూ బసవన్నల ఆటలతో, హరిదాసు కీర్తనలతో మకర సంక్రాంతికి స్వాగతం పలుకుగా సంక్రాంతి లక్ష్మి ముంగిట్లోకి వచ్చింది..!అంబరాన రంగురంగుల గాలిపటాల అలలతో, పిండి వంటల సువాసనలతో ముక్కారు పంట సిరులు నటింట చేరగా అన్నదాతల చిరునవ్వుతో మకర సంక్రాంతికి స్వాగతం పలకగా సంక్రాంతి లక్ష్మి ముంగిట్లోకి వచ్చింది..!

భోగిమంటలతో నిసిరాత్రి చీకట్లను పారద్రోలుతూ మకర సంక్రాంతికి స్వాగతం పలుకుగా సంక్రాంతి లక్ష్మి ముంగిట్లోకి వచ్చింది..!

కోడిపందాల ఎడ్ల పందాల గెలుపు ఈలలతో మకర సంక్రాంతికి స్వాగతం పలుకగా పలుకుగా సంక్రాంతి లక్ష్మి ముంగిట్లోకి వచ్చింది..!

మన సంక్రాంతి సంస్కృతి సాంప్రదాయం కలకాలం నిలవాలని కోరుకుంటూ మీకు మీ కుటుంబ సభ్యులకు మకర సంక్రాంతి శుభాకాంక్షలు....

మీ
మంజుల పత్తిపాటి (కవయిత్రి)

# ఎన్సీసి ఆధ్వర్యంలో ఘనంగా జాతీయ యువజన దినోత్సవం




సి కే న్యూస్ యాదాద్రి భువనగిరి జిల్లా ప్రతినిధి (సంపత్) జనవరి 12:జాతీయ యువజన దినోత్సవం పురస్కరించుకొని ఆలేరు జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల ఎన్సిసి విభాగం వివేకానంద జయంతిని ఘనంగా నిర్వహించింది. ఈ సందర్భంగా పాఠశాల నుండి వివేకానంద విగ్రహ కూడలి వరకు ర్యాలీ నిర్వహించారు. ఈ సందర్భంగా ఎన్ సి సి అధికారి దూడల వెంకటేశ మహేష్ మాట్లాడుతూ.. వివేకానంద అంటేనే యువతకు ఆదర్శమని, ఒక మోడల్ అని, అందరు యువకులు వివేకానంద ను




ఆదర్శంగా తీసుకోవాలన్నారు. ఈ జయంతి సందర్భంగా కాబోయే యువతరమైన విద్యార్థులు ఒక సంకల్పం తీసుకోవాలన్నారు. వారు తీసుకునే సంకల్పం ఒక గొప్ప లక్ష్యంగా ఉండాలని, ఆ లక్ష్యాన్ని చేరుకునే వరకు విశ్రమించకూడదన్నారు. అపజయాలు ఎన్నొచ్చినా విజయం సాధించేవరకు విశ్రమించకూడదని... ఇదే వివేకానంద జాతికి ఇచ్చిన సందేశం అన్నారు. ఈ కార్యక్రమంలో ఎన్ సి సి కాడెట్లు శ్రీజశ్విని, భాను, భావిక, శివకృష్ణ, శివకార్తీక్, వైష్ణవి, అఖిల, భావిక, సంగీత్,విజయ్, సౌమ్య తదితరులు పాల్గొన్నారు.

# ఘనంగా స్వామి వివేకానంద జయంతి

- ముఖ్యఅతిథిగా కేశంపేట మాజీ వైస్ ఎంపీపీ పసుల నరసింహ యాదవ్

శేఖర్ గౌడ్ రంగారెడ్డి జిల్లా షాద్ నగర్ నియోజకవర్గం జనవరి 12:( సి కె న్యూస్ )భారతీయ సనాతన ధర్మ ఔన్నత్యాన్ని ప్రపంచానికి చాటి చెప్పిన తాపసి, తన సందేశాల ద్వారా భారత జాతిని జాగృతం చేసిన ఋషి.. అణువణువున దేశభక్తిని, ధార్మిక శక్తిని చాటిన దేవర్షి శ్రీ స్వామి వివేకానంద జయంతి సందర్భంగా వారికి ఘన నివాళులు జాతీయ యువజన దినోత్సవం శభాకాంక్షలు స్వామి వివేకానంద జయంతి సందర్భంగా వివేకానంద విగ్రహానికి పూలమాలలు వేసి నివాళులు అర్పించిన మాజీ కేశంపేట్ మండలం వైస్ ఎంపీపీ పసుల నరసింహయాదవ్, మాజీ వార్డు సభ్యులు నిర్ధావెళ్ళి జంగయ్య, గ్రామ పెద్దలు మామిడి అంజయ్యగౌడ్,అల్లె యాదయ్య, చుక్క శంకరయ్య,చిప్ప శ్రీను గారు %వాా్‌శీబ్ష్ట్ర% సభ్యులు పుట్నాల పాండు,పుట్నాల గణేష్, పాపని రాజేష్ నేత, పల్లటి



శివ నేత, బోలుగం సురేష్, పసుల రాజశేఖర్ యాదవ్, గుమ్మడి మధు,అల్లె జగదీష్ గ్రామ యువకులు పాల్గొన్నారు..

# ఇచ్చిన మాట నెరవేర్చిన ఆరోగ్యశాఖ మంత్రి దామోదర్ రాజనర్సింహ

సికే న్యూస్ చేగుంట రిపోర్టర్ కొండి శ్రీనివాస్ జనవరి 12:మెదక్ జిల్లా చేగుంట లో జరిగిన ప్రజా పాలన కార్యక్రమంలో చేగుంట కాంగ్రెస్ నాయకులు, గ్రామ నాయకులు, క్రీడాకారులు దుబ్బాక నియోజవర్గ కాంగ్రెస్ పార్టీ ఇంఛార్జి చెరుకు శ్రీనివాస్ రెడ్డి ఆధ్వర్యంలో, మాకు క్రీడా ప్రాంగణానికి, స్థలం ఉంది కానీ సరైన వసతులు లేవని ఆరోగ్య శాఖ మంత్రివర్యుకు వినతి పత్రం ఇవ్వడం జరిగింది, దీనికి సంబంధించిన ప్రొసీడింగ్ కాపీని నేడు చేగుంట లో నిర్వహించిన ప్రెస్ మీట్ లో చెరుకు శ్రీనివాస్ రెడ్డి మండలం కు యువతకు క్రీడా గ్రౌండ్ కు కొరకు 8. లక్షల 40వేల రూపాయలు,మరియు చేగుంట శుక్రవారం మార్కెట్కు వచ్చే మహిళల కోసం టాయిలెట్స్ మంజూరు చేయడం జరిగింది, దీనికి సంబంధించిన ప్రొసిడింగ్ కాపీని నేడు విడుదల చేయడం జరిగింది, ప్రజాపాలన కార్యక్రమంలో ఇచ్చిన మాట ప్రకారం మంజూరు చేసినందుకు, మండల కాంగ్రెస్ పార్టీ తరఫున, పట్టణ ప్రజల తరఫున, మంత్రి కి కృతజ్ఞత తెలుపడం జరిగింది,,ఈ కార్యక్రమంలో మండల్ కాంగ్రెస్ పార్టీ ఉపాధ్యక్షులు మాసాయిపేట శ్రీనివాస్, జనరల్ సెక్రెటరీ కొండి శ్రీనివాస్, మొజామిల్, సర్పంచ్ కాషా బోయినా భాస్కర్, మండల్ ఎస్సె సెల్ అధ్యక్షుడు స్టాలిన్ నర్సింహులు, మండల యువ సంద్రగు శ్రీకాంత్.ఎస్టీ సెల్ ఫకీర్ నాయక్, సోషల్ మీడియా కోఆర్డినేటర్ మోహన్ నాయక్, సేవాదళ్ పుర ఆగం, సీనియర్ నాయకులు బల్ రెడ్డి, కన్యారాం సతీష్, కిసాన్ మండల్ అధ్యక్షుడు. చౌదరి శ్రీనివాస్, మహేష్ రాజు కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు

# వృక్షో రక్షతి రక్షిత



సికె న్యూస్ ప్రతినిధి,జూలూరుపాడు:భారతీయ యువతకు స్పూర్తి ప్రదాత శ్రీ స్వామి వివేకానంద జయంతి సందర్భంగా ఈరోజు భద్రాద్రి కొత్తగూడెం జిల్లా జూలూరుపాడు మండల పరిధిలోని పాపకొల్లు గ్రామం నందు గల శ్రీ శ్రీ శ్రీ కోట మైసమ్మ తల్లి దేవాలయం నందు ప్రత్యేక పూజలు నిర్వహించి, ఆలయ ప్రాంగణంలో వేప మొక్కను నాటి ప్రజలందరికీ జాతీయ యువజన దినోత్సవ శుభాకాంక్షలు తెలియజేసిన టిపిసిసి భద్రాద్రి కొత్తగూడెం జిల్లా సోషల్ మీడియా కోఆర్డినేటర్ నవీన్ రాథోడ్, మండల బీసీ సెల్ నాయకులు అరిగెల నరసింహారావు, ఉపాధ్యాయులు మద్దిశెట్టి శ్రీనివాసరావు, యువజన నాయకులు శెట్టి వెంకటేష్, మద్దిశెట్టి వంశీ, భుఖ్యా అమ్రు నాయక్, ముల్లపాటి అప్పారావు, పురేటి తిరుపతిరావు, ఎన్ వెంకటేశ్వరరావు మరియు తదితరులు పాల్గొన్నారు.

# వివేకానంద స్వామిని నేటి యువతకు స్ఫూర్తి సర్పంచ్ స్వర్ణలత భాగ్యరాజ్

సికే న్యూస్ చేగుంట రిపోర్టర్ కొండి శ్రీనివాస్ జనవరి 12 :చేగుంట మండల్ చందాయిపేట గ్రామసర్పంచ్ బుడ్డ స్వర్ణలతభాగ్యరాజ్.

ఈ సందర్భంగా మీడియాతో మాట్లాడుతు వేదాంత, యోగ తత్త్వ శాస్త్రములలో సమాజముపై అత్యంత ప్రభావము కలిగించిన ఒక ప్రఖ్యాత ఆధ్యాత్మిక నాయకుడు, భారత దేశాన్ని మాత్రమే జాగృతం చెయ్యడమే కాకుండా ఇతర దేశాలను కూడా ఉపన్యాసముల ద్వారా జాగృతం చేసిన గొప్ప మహానీయుడని అన్నారు."గమ్యం చేరేవరకు ఆగవద్దు జాగృతులు కండి".ఇలాంటి అనేక దివ్య ప్రభోదాలు అందించిన గొప్ప వ్యక్తి స్వామి వివేకానంద అని అన్నారు. ప్రతి ఒక్కరు ఆయన అడుగు జాడల్లో నడవాలన్నారు.



# బాల్య మిత్రుని ఆదుకున్న తోటి స్నేహితులు



శేఖర్ గౌడ్ రంగారెడ్డి జిల్లా షాద్ నగర్ నియోజకవర్గం జనవరి 12:(సి కే న్యూస్ )బాల్యంలో తమ తోపాటు కలసి చదువుకున్న తోటి మిత్రుడు అనారోగ్యానికి గురైన విషయం తెలుసుకున్న స్నేహితులు ఆర్థిక సహాయాన్ని అందజేశారు. శుక్రవారం మండల పరిధిలోని వేములనర్వ గ్రామానికి చెందిన వన్నాడ రాజు గౌడ్ గత కొంతకాలం నుండి అనారోగ్యానికి గురై ఆస్పత్రిలో చికిత్స పొందుతున్నాడు. ఈ విషయం తెలుసుకున్న బాల్య స్నేహితులతో పాటు కలసి చదుకున్న మిత్రులు 54 వేలు ఆర్థిక సహాయం అందజేశారు. గత కొన్ని నెలలుగా అనారోగ్యంతో బాధపడుతున్నా తోటి మిత్రుని ఆర్థికంగా ఆదుకొని తమ మంచి మనసును చాటుకున్నారు. కుటుంబానికి అన్ని వేలల అండగా ఉంటామని భరోసా ఇచ్చారు. ఈ కార్యక్రమంలో తోటి మిత్రులు రమణ గౌడ్, %వీణ% లాయక్, గోపాల్, కాంగ్రెస్ నాయకులు కటికె మల్లేష్, సాయిలు గౌడ్, పెద్ద నర్సింహా, దాసు నాయక్, మనోహర్ గౌడ్, శ్రీను గ్రామస్తులు పాల్గొన్నారు.

# శివాజీ యూత్ ఆధ్వర్యంలో ఘనంగా స్వామి వివేకానంద జయంతి వేడుకలు

అనంతరం సంక్రాంతి గ్రామీణ క్రీడల కరపత్రికల ఆవిష్కరణ



సి కె న్యూస్ ఆత్మకూర్ ఎం రిపోర్టర్ షేక్ అజీజ్

ఆత్మకూరు ఎం జనవరి 12: ప్రపంచ స్ఫూర్తి ప్రదాత లేవండి, మేల్కొనండి, లక్ష్యాన్ని చేరుకునే వరకు ఆగకండి అని భావి తరాల యువతకు దిశా నిర్దేశం చేసిన స్వామి వివేకానంద గారి జయంతిని పురస్కరించుకొని శివాజీ యూత్ ఆధ్వర్యంలో వారి చిత్ర పటానికి పూలమాలలు వేసి నివాళులు అర్పించారు. అనంతరం నోముల సిద్ది నర్సి రెడ్డి గారి జ్ఞాపకార్థం వారి కుమారుడు పాక్స్ డైరెక్టర్ లినోముల వెంకట్ రెడ్డి గారి సహకారంతో సంక్రాంతి పండుగ 14, 15,16 తేదీలలో నిర్వహించే గ్రామీణ క్రీడోత్సవాలను విజయవంతం చేయాలని కోరుతూ సర్పంచ్ జన్నాయికోడె నగేష్ గారి చేతుల మీదుగా కరపత్రికల ఆవిష్కరణ చేశారు. ఈ కార్యక్రమంలో సీపీఎం కార్యదర్శి రాచమల్ల సత్తయ్య, రంగ శ్రీను , శివాజీ యూత్ అసోసియేషన్ అధ్యక్షులు కోరే మల్లేశం, ప్రధాన కార్యదర్శి మజ్జిగ నరేష్, మజ్జిగ బీరయ్యా వంగ శ్రీనివాస్ యాస గోవర్ధన్ రెడ్డి పాంజాల మధు జన్నైకొడే మురళి శాంతి కానుకుంట్ల మహేష్ మాండ్రా మహేందర్ ధీగోజు సురేంద్ర చారి రాగటి సత్యనారాయణ, కోరే అశోక్,యాస శ్రీకాంత్, మజ్జిగ శ్రీశైలం చేపూరి సాయి మురారిషెట్టీ సందీప్ నాతి వినయ్ లొడి మణికంఠ కోరే దుర్గా ప్రసాద్ తదితరులు పాల్గొన్నారు

# అంతర్జాతీయ తెలుగు మహాసభలో భద్రాద్రి వాసి.

- కథా పఠనం లో ప్రతిభ కనబరిచిన ఎర్రం శెట్టి పూర్ణ.

సీ కే న్యూస్ భద్రాద్రి కొత్తగూడెం జిల్లా ప్రతినిధి, ( సాయి కౌశిక్),జనవరి 12,

ఆంధ్రప్రదేశ్ రాష్ట్రం, రాజ మహేంద్రవరంలో ఆంధ్ర సారస్వత పరిషత్ మరియు శ్రీ చైతన్య విద్యా సంస్థల ఆధ్వర్యంలో జరిగిన రెండవ అంతర్జాతీయ తెలుగు మహాసభలలో భద్రాచలం పట్టణం నుంచి యర్రంశెట్టి పూర్ణ దుర్గాదేవి పాల్గొని ప్రతిభను కనబరిచారు.

మాస్ట్రో డాక్టర్ గజల్ శ్రీనివాస్ అధ్యక్షతన ప్రముఖ శ్రీరసరాజు, అందెశ్రీ వంటి ప్రముఖులు పాల్గొని రేపటి తరాలకు తెలుగు భాష వైభవాన్ని తెలియజేస్తూ ప్రసంగించారు. ఈ సందర్భంగా ఎంతోమంది సాహితీ ప్రముఖుల వారసులకు వారి సాహిత్య సేవలు పూర్వవైభవాలను గుర్తు చేసుకుంటూ పూర్ణకుంభ బహుమతులతో సత్కరించారు. ఈ వేడుకలలో కథా పఠనంలో ఉత్తమ ప్రతిభను కనబరిచిన ఎర్రం శెట్టి పూర్ణ దుర్గ దేవి గజల్ కవి కొత్తగూడెం రాజేష్ చేతుల మీదుగా ప్రశంసా పత్రం ,మెడల్ అందుకున్నారు. ఈ వేడుకలకు డబ్బే దేశాల నుండి లక్షకు పైగా తెలుగు భాషాభిమానులు, సాహిత్య ప్రముఖులు, వివిధ రాష్ట్రాల గవర్నర్లు పాల్గొన్నారు.



# మహిళలు రాజకీయ ఆర్థిక సామాజిక రంగాలలో ముందుండాలి.

- ఘనంగా బండారు తులసి స్మారక ముగ్గుల పోటీలు.



**సీ కే న్యూస్ భద్రాద్రి కొత్తగూడెం జిల్లా ప్రతినిధి, ( సాయి కౌశిక్),జనవరి 12,** భద్రాచలం పట్టణంలోని నాలుగవ వార్డు పరిధిలో బండారు తులసి స్మారక ఏడవ సంక్రాంతి ముగ్గుల పోటీలు ఉత్సాహ భరిత వాతావరణంలో వైభవంగా జరిగాయి. ఈ పోటీలలో ముగ్గులు వేసి గెలుపొందిన విజేతలకు బహుమతులు ప్రముఖ వైద్యురాలు సరోజినీ , క్రాంతి విద్యాలయం కరస్పాండెంట్ సోమ రౌతు. సమతా ప్రముఖ న్యాయవాది కే శుభ శ్రీ అందించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ మహిళలు రాజకీయ ఆర్థిక సామాజిక రంగాలలో ముందుకు సాగాలనికోరారు. సమాజంలో మహిళల పాత్ర ఎంతో కీలకమైనదని ఈ సందర్భంగా గుర్తు చేశారు. ముగ్గుల పోటీలలో పాల్గొన్న మహిళలను, విజేతలుగా గెలుపొందిన వారికి వారు అభినందనలు తెలియజేశారు. ముగ్గుల పోటీలకు న్యాయ నిర్ణేతలుగా కే లక్ష్మి, ఏ వినిలా రాణి, పి సునీత వ్యవహరించారు. మొదటి బహుమతి తేజస్వి, హేమ, మూడవ బహుమతి శ్వేతా గెలుచుకున్నారు. వీరితోపాటు మరో నాలుగు స్పెషల్ ప్రైజులు, మరో 10 కన్సోలేషన్ బహుమతులు, పోటీలో పాల్గొన్న ప్రతి ఒక్కరికి ప్రోత్సాహక బహుమతి నిర్వాహకులు అందజేశారు. ఈ కార్యక్రమానికి మాజీ వార్డు మెంబర్ బండారు శరత్ బాబు అధ్యక్షత వహించగా. ఈ కార్యక్రమంలో ప్రముఖ సంఘ సేవకులు గాదే మాధవరెడ్డి, సిపిఎం పట్టణ కార్యదర్శి గడ్డం స్వామి, డి లక్ష్మి, జి జీవనజ్యోతి, ఎం సుబ్బలక్ష్మి తోపాటు బండారు సరస్వతి, చంద్రలేఖ, జి పద్మావతి, సిహెచ్ విశాల, కే స్వరూప, సిహెచ్ మంజుల, పి ధనలక్ష్మి, తదితరులు పాల్గొన్నారు.

## ఏమ్ పి బండి పార్థసారథి రెడ్డి సహకారంతో విద్యార్థినికి ల్యాబ్ టాబ్.

విద్యార్థినికి ల్యాబ్ ట్యాబ్ ను అందజేసిన సండ్ర వెంకట వీరయ్య .



**సి కే న్యూస్ సత్తుపల్లి ప్రతినిధి మునిర్ .** మండల పరిధిలోని గంగారం గ్రామానికి చెందిన రాచమల్ల రవికుమార్ నాగమణి దంపతుల కుమార్తె రాజమళ్ళ భవ్యశ్రీ ఫ్యాషన్ డిజైనింగ్ మాస్టర్ ఆఫ్ ఆర్ట్స్ విభాగంలో 62 ర్యాంకుతో జవహర్‌లాల్ నెహ్రూ ఆర్కిటెక్చర్, ఫైన్ ఆర్ట్స్ విశ్వవిద్యాలయం సీటు సాధించగా తన ఉన్నత విద్య కోసం ల్యాబ్ టాబ్ ను అందించాలని రాజ్యసభ సభ్యులు బండి పార్థసారథి రెడ్డి ని కోరగా, ఏర్పాటుచేసిన ల్యాబ్ ట్యాబ్ ను సండ్ర వెంకట వీరయ్య సత్తుపల్లిలోని క్యాంపు కార్యాలయంలో విద్యార్థిని రాచమల్ల భవ్యశ్రీ కి అందజేశారు. పుట్టిన ప్రాంతానికి సేవ చేయలని సంకల్పంతో రాజ్యసభ సభ్యులు బండి పార్థసారథి రెడ్డి అభివృద్ధి కార్యక్రమాలతో పాటు విద్యార్థులకు చేయూతగా సేవా కార్యక్రమాలతో అండగా నిలుస్తున్నారని వారి సేవా కార్యక్రమాలకు సండ్ర వెంకట వీరయ్య ప్రత్యేక ధన్యవాదాలు తెలిపారు. ల్యాప్ టాబ్ ను అందజేసి విద్యార్థికి శుభాకాంక్షలు తెలిపి రానున్న కాలంలో ఉన్నత విద్యలో మరెన్నో విజయాలు సాధించాలని ఆమెని ఆశీర్వదించారు. ఈ కార్యక్రమంలో జిల్లా గ్రంథాలయ సంస్థ చైర్మన్ కొత్తూరు ఉమామహేశ్వరరావు, సత్తుపల్లి మున్సిపల్ చైర్మన్ కూసంపూడి మహేష్, మండల బిఆర్ఎస్ పార్టీ అధ్యక్షులు యాగంటి శ్రీనివాసరావు, మండల బిఆర్ఎస్ పార్టీ నాయకులు దొడ్డ శంకరరావు, సత్తుపల్లి టౌన్ బిఆర్ఎస్ పార్టీ ప్రధాన కార్యదర్శి మల్లూరి అంకమరాజు, గోగులముడి బాలాజి రెడ్డి, పట్టణ సోషల్ మీడియా అధ్యక్షులు పర్వతనేని వేణు, కొప్పుల అవినాష్, గరిడేపల్లి వెంకీ తదితులున్నారు.


## భద్రకాళీ సమేత వీరభద్రుడికి వెండి నాగాభరణం అందించిన తాళ్లూరి జయశేఖర్.



**సీ కే న్యూస్ భద్రాద్రి కొత్తగూడెం జిల్లా ప్రతినిధి, ( సాయి కౌశిక్),జనవరి 12,** బూర్గంపాడు మండలం మోతెగడ్డ వీరభద్రస్వామికి తానా మాజీ అధ్యక్షులు, తాళ్లూరి పంచాక్షరయ్య చారిటబుల్ ట్రస్ట్ డైరెక్టర్ తాళ్లూరి జయశేఖర్–నీలిమ దంపతులు వెండి నాగాభరణం అందజేశారు. శుక్రవారం ఆలయాన్ని కుటుంబసమేతంగా దర్శించుకుని ప్రత్యేక పూజలు చేశారు. అనంతరం వెండి నాగాభరణాన్ని ఆలయ ఈవో సుదర్శనానికి అందించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. అందరూ సుఖ సంతోషాలతో ఉండాలని స్వామి వారిని ప్రార్థించినట్లు తెలిపారు. ఈ కార్యక్రమంలో ప్రవాస భారతీయురాలు డా. గొట్టిపాటి అనితారాణి, ఇరవెండి మాజీ ఎంపీటీసీ సభ్యుడు వల్లూరిపల్లి వంశీకృష్ణ, జయశేఖర్ కుమారుడు శ్రీ సాయి పంచాక్షర్, కుమార్తె శ్రీభావన తదితరులు పాల్గొన్నారు.

## కల్పవృక్ష నారసింహుని దర్శనం కొరకు వచ్చిన యూట్యూబ్ స్టార్స్.....

- ఈ క్షేత్రంలో ఉన్న కల్పవృక్ష నారసింహ సాలగ్రామ మూర్తిని ఒక్కసారి దర్శిస్తే చాలు....



**సీ కే న్యూస్ భద్రాద్రి కొత్తగూడెం జిల్లా ప్రతినిధి, ( సాయి కౌశిక్),జనవరి 12,** కల్పవృక్షనారసింహ సాలగ్రామమూర్తి చూపిస్తున్న మహిమలు ఎన్నో.ఇక్కడ స్వామిని దర్శనం చేసుకొని ముడుపు కడితే అనుకున్న పని జరుగుతుందని తెలుసుకొని గతంలో ఇక్కడకు వచ్చామని, ఎన్నో విజయాలను అనతి కాలంలోనే పొందామని డైరెక్టర్ మరియు లిరిక్ రైటర్ కే కే రాజు అన్నారు. ఈ సందర్భంగా రాజు మాట్లాడుతూ రెండేళ్ల క్రితం ఎవరో చెపితే ఇక్కడకు వచ్చామని కానీ ఇక్కడ ముడుపులు చెల్లించిన తరువాతనే ఎన్నో హిట్ సాంగ్స్ ని మా బ్యానర్ లో చేశామని ఒక్కో సాంగ్ కొన్ని మిలియన్ల వ్యూస్ తో ప్రేక్షకుల మనసులు దోచాయని మళ్ళీ ప్రేక్షకుల మన్ననలు పొందే భాగ్యం దొరుకుతుందనే ఆశతో ఇక్కడికి వచ్చామని అన్నారు. నిజంగా ఇక్కడ ఏది కోరితే అది నెరవేరుతుందని సీనియర్ ఆర్టిస్ట్ జయకృష్ణ, హీరోయిన్ శ్రీయదీప్ అన్నారు. మొదటి సారి దర్శనం చేసుకున్నప్పుడు ముడుపులు కట్టామని మాకు చిన్న గుర్తింపు వస్తే చాలు అనుకున్నాం కానీ మేమే స్టార్స్ అవుతామని అనుకోలేదని అన్నారు. ఇక్కడకు రావడం మా అదృష్టంగా భావిస్తున్నామని, ప్రస్తుతం మేము ఎన్నో సాంగ్స్ చేస్తూ బిజీగా ఉంటున్నామంటే అది కల్పవృక్ష నారసింహస్వామి లీలగానే భావిస్తున్నామని అన్నారు.సంక్రాతి తరువాత స్వామి వారి పాటనే షూట్ చేసి స్వామివారికి దక్షిణగా ఇస్తామని అన్నారు. కల్పవృక్షనారసింహ సాలగ్రామమూర్తి పై డా. కృష్ణ చైతన్య స్వామి రాసిన పాట మొదటి చరణం చిత్రీకరణ పూర్తిచేయడం జరిగినది. హైదరాబాద్ నుండి వచ్చిన ఈ బృందానికి కల్పవృక్షనారసింహ సాలగ్రామ ఆశ్రమం నిర్వాహకులు డా. కృష్ణ చైతన్య స్వామి మంగళా శాసనములు అందించి నృసింహ రక్ష ను అందించడం జరిగినది ఈ కార్యక్రమం లో ఆశ్రమం నిర్వాహకులు డా. కృష్ణ చైతన్య స్వామి కే కే మీడియాస్ అధినేత రాజు, సీనియర్ మరియు జూనియర్ ఆర్టిస్ట్ లు పాల్గొన్నారు.

## సాయిస్ఫూర్తి ఇంజనీరింగ్ కళాశాలలో వైభవంగా సంక్రాంతి పండుగ సంబరాలు





**సి కే న్యూస్ సత్తుపల్లి ప్రతినిధి మునీర్.**
మండల పరిధిలోని గంగారం సాయిస్ఫూర్తి ఇంజనీరింగ్ కళాశాల ప్రాంగణంలో బిటెక్ అన్ని బ్రాంచీలు,డిప్లొమా,యంబిఎ విద్యార్థినీ,విద్యార్థులు, మహిళాసాధికారతసంస్థ మరియు సాయిస్ఫూర్తిసేవాసమితి వారి సంయుక్తాద్వార్యంలో సంక్రాంతి పండుగను వైభవంగా జరుపుకున్నారు.

కళాశాల ప్రిన్సిపాల్ వూటుకూరి శేషారత్నకుమారి మాట్లాడుతూ సంక్రాంతి పండుగ యొక్క ఔనత్యాన్ని వివరిస్తూ సంక్రాతి అనగా సూర్యుడు రాశిలో ప్రవేశించడం అని ఈ పండుగ 3రోజులు పాటు జరుపుకుంటారని మొదటి రోజున సాధారణంగా ప్రతిసారి జనవరి 14న జోగి పండుగ జోగి మంటలతో ప్రారంభం అవుతుంది.రెండవ రోజున సంక్రాంతి అని ఈ రోజు పాలు పొంగించి దానితో మితాయిలు తాయారు చేయడం,అరిసెలు,బొబ్బట్లు,జంతికలు,చక్కినాలు,సేమియాపాయసం,పరమాన్నం,గారెలు మొదలగు వంటకాలు తయారు చేసుకొని నూతన వస్త్రములు ధరించి పండుగను ఆస్వాదిస్తారని చెప్పారు.

అంతేకాకుండా మూడవ రోజున కనుమ దీనికి ఒక ప్రత్యేకత ఉంది.రైతులు వ్యవసాయంలో తమకు ఎంతో ఉపయోగకరంగా ఉండే పశువులను శుభపరచి వాటికి పూజలు చేయడంతో పాటు వాటికీ శుభాకాంక్షలు తెలుపుతారని వివరించారు. అయితే దక్షణ భారతదేశంలోని ప్రజలు ఈ పండుగను మూడురోజులు శ్రద్ధాసక్తులతో జరుపుకోవడం జరుగుతుంది.దీనిని పురస్కారించుకొని కళాశాల ప్రాంగణంలో ముగ్గుల పోటీలు(రంగోలి)నిర్వహించటం జరిగింది.

ఈ ముగ్గుల పోటీల ఏర్పాటుతో రంగు రంగుల ముగ్గులతో కళాశాల వాతావరణం ఆహ్లాదకరంగా మారిందని ఈ పోటీల్లో బాలికలతో పాటు బాలురు కూడా పాల్గొన్నడం విశేషంగా చెప్పవచ్చుఅన్నారు. ఈనెల 10, 11 తేదీల్లో జవహర్ లాల్ నెహ్రు టెక్నలాజికల్ యూనివర్సిటీ హైదరాబాద్ పరిథిలో రామంతపూర్ గవర్నమెంట్ పాలిటెక్నిక్ కళాశాల హైదరాబాదులో రాష్ట్రస్థాయి డిప్లొమా వాలీబాల్ పోటీల్లో సాయిస్ఫూర్తి ఇంజనీరింగ్ కళాశాల ద్వితీయ స్థానం సాధించింది. తెలంగాణ రాష్ట్రంలో అన్ని జిల్లాల నుండి ప్రథమ స్థానం పొందిన 10 జిల్లాల నుండి ఈ పోటీల్లో పాల్గొన్నడం జరిగింది. వచ్చే నెలలో కర్ణాటకలో జరిగే సౌత్ జోన్ పోటీలకు తెలంగాణ రాష్ట్రం తరపున తమ కళాశాలకు చెందిన కె. ఆదర్శ్ సియస్ఈ , యన్. రవితేజ ఈఈఈ ఎంపికైనారు.

తెలంగాణ రాష్ట్రం నుండి జాతీయ స్థాయిక టీం 12 మందిలో తమ కళాశాలకు చెందిన విద్యార్థులు 2(ఇద్దరు) ఎంపికైనారు. వీరిని కళాశాల ఫిజికల్ డైరెక్టర్ శ్రీ డి.రఘుపతిరెడ్డి అభినందించడం జరిగింది. కళాశాల విద్యార్థినీ,విద్యార్థులు మరియు ఫ్యాకల్టీ మెంబర్స్,సంప్రదాయ వస్త్రధారణతో కళాశాల ప్రాంగణం నిండిపోయింది.దీనికి భాద్యులుగా రాచమళ్ళ.శ్రీదేవి,కె.వాసవి, సిహెచ్.లీలావతి, యస్. సుధారాణి, కె.లలిత, యస్.జ్యోతి, వి.సుష్మ, ఎం. రాణి, ఏమ్ ఎన్ వి.సత్యవేణి, జి.రాజేశ్వరి, కె.సోనీ, కుమారి కె. అంకిత చింతల.శైలజ లు వున్నారు.

## సిటీ స్టైల్ జిమ్ లో ఫిట్నెస్, బీ.పీ, షుగర్ మీద అవగాహన.

- భద్రాచలం ప్రముఖ వైద్య నిపుణులు డాక్టర్ శివరామకృష్ణ ప్రసాద్.



**సీ కే న్యూస్ భద్రాద్రి కొత్తగూడెం జిల్లా ప్రతినిధి, ( సాయి కౌశిక్),జనవరి 12,** భద్రాచలం సిటీ స్టైల్ జిమ్ లో శుక్రవారం జిమ్ కోచ్ జి. వి రామిరెడ్డి ఆధ్వర్యంలో నిర్వహించిన ఫిట్నెస్ మీద అవగాహన కార్యక్రమంలో పాల్గొన్న భద్రాచలం ప్రముఖ వైద్య నిపుణులు డాక్టర్ శివరామకృష్ణ ప్రసాద్ ( ఎంబీబీఎస్, అనస్తీషియా, షుగర్ స్పెషలిస్ట్) మాట్లాడుతూ, ఈ దైనందిన జీవితంలో, ఆరోగ్యమే మహాభాగ్యం అని తెలుపుతూ, ప్రతి ఒక్కరూ కూడా ఆహార నియమాలతో పాటు, వ్యాయామం చేయటం తప్పనిసరి అని తెలిపారు, కార్డియో వేస్కులర్ ఎక్సర్సైజులు చేయడం ద్వారా, బీపీ మరియు షుగర్ ను అదుపులో ఉంచుకోవచ్చు అని తెలిపారు. అంతేకాకుండా వెయిట్స్ ను లిఫ్ట్ చేయడం ద్వారా, మజిల్ డెవలప్మెంట్, బోన్ డెన్సిటీ స్ట్రాంగ్ అవుతుందని, అంతేకాకుండా మన బాడీలో మజిల్ డెవలప్మెంట్ ఉన్నవారికి, షుగర్ కూడా తక్కువ వచ్చే అవకాశాలుంటాయని తెలిపారు. శుద్ధికరణ చేసిన పిండిపదార్థలకు దూరంగా ఉండాలని, ఉదయం మరియు రాత్రి మాత్రమే టిఫిన్ చేసి, మధ్యాహ్నం భోజనం లో బ్రౌన్ రైస్ వాడుకోవాలని చెప్పారు. ఆహారం లో రోజు ఆకు కూరలు భాగం చేసుకుంటే మలబద్ధకం మరియు పెద్ద పేగు క్యాన్సర్ ని నివారించుకోవచ్చు అని తెలిపారు. నలభై ఏళ్ళు దాటిన ప్రతి ఒక్కరు మాంసం, బ్రాయిలర్ చికెన్ వాడకం తగ్గించి, నాటు కోడి మరియు చేపను ఆహారం లో చేర్చుకోవాలని పిలుపునిచ్చారు. ప్రతిరోజు ప్రతి వ్యక్తి కూడా ఒక గంట లేదా గంటన్నర పాటు కార్డియో వెస్కులర్ మరియు స్ట్రెంత్ ఎక్సర్సైజులు చేసినట్లయితే, దాదాపుగా డాక్టర్ దగ్గరికి వెళ్ళవలసిన అవసరం ఉండదని చెప్పి తెలిపారు. భద్రాచలం లాంటి ట్రైబల్ ఏరియా లో సిటీ స్టైల్ జిమ్ ఏర్పాటు చేసి, ధనాపేక్ష లేకుండా ఎంతో మంది యువతకు మరియు భద్రాచలం ప్రజలకు ఆరోగ్యం పట్ల అవగాహనా కల్పిస్తూ మరియు జిమ్ కి వచ్చే యువతను, ప్రజలను వారిలో నైపుణ్యాలను గుర్తించి, వారిలో ఎంతో మందిని జాతీయ క్రీడాకారులగా తీర్చిదిద్దుతున్న కోచ్ జీవీ రామిరెడ్డి సేవలను కేంద్ర ప్రభుత్వం గుర్తించి అర్జున్ అవార్డు ఇవ్వాలని, డాక్టర్ శివరామకృష్ణ ప్రసాద్, మరియు ఇతర క్రీడాకారులు మనసారా కోరుకున్నారు.ఈ కార్యక్రమంలో భద్రాచలం సిటీ స్టైల్ జిమ్ కోచ్ జీవీ రామిరెడ్డి, జాతీయస్థాయి పవర్ లిఫ్టర్ మహంతి వెంకటకృష్ణాజీ ( సుధా జ్యువెలర్స్ అధినేత ). పసగడ రాజేష్( ఓంశాంతి జ్యువెలర్స్ అధినేత ) భోగాల వీరారెడ్డి, ఠాకురీట్ భార్గవ్, శ్రీరామ్, మరియు సిటీ స్టైల్ జిమ్ సభ్యులు ఈ కార్యక్రమంలో పాల్గొన్నారు.

## బార్ అసోసియేషన్ ఆధ్వర్యంలో ఘనంగా ముగ్గుల పోటీలు.



**సీ కే న్యూస్ భద్రాద్రి కొత్తగూడెం జిల్లా ప్రతినిధి, ( సాయి కౌశిక్),జనవరి 12,**
భద్రాచలం బార్ అసోసియేషన్ ఆధ్వర్యంలో స్థానిక జ్యుడిషియల్ ప్రథమశ్రేణి న్యాయమూర్తి కోర్టు ప్రాంగణంలో ముగ్గుల పోటీలు చాలా వైభవంగా జరిగాయి . మహిళా న్యాయవాదులు ఎంతో ఉత్సాహంగా ఈ పోటీలలో పాల్గొన్నారు. ప్రథమ బహుమతి పి.తరుణి, ద్వితీయ బహుమతి బాషం శారద, తృతీయ బహుమతి విద్యాధరి గెలుచుకున్నారు. ఈ పోటీలకు న్యాయ నిర్ణేతలుగా అసిస్టెంట్ పబ్లిక్ ప్రాసిక్యూటర్ సాంబ దుర్గాబాయి, ప్రభుత్వ జూనియర్ కళాశాల ప్రిన్సిపాల్ శ్రీమతి కృష్ణవేణి, ప్రముఖ సంఘ సేవకురాలు కేతినేని లలిత వ్యవహరించారు. బార్ అసోసియేషన్ అధ్యక్షులు కోట దేవదానం, ఏపిపి సాంబ దుర్గాబాయి మాట్లాడు
తూ మహిళా న్యాయవాదులకి ముగ్గుల పోటీలు నిర్వహించడం అభినందనీయమని, మహిళలు అన్ని రంగాలలో రాణించాలని ఆకాంక్ష వ్యక్తం చేసారు. ప్రధాన కార్యదర్శి కె. నవీన్, తరుణి, పామరాజు తిరుమలరావు, సాధనపల్లి సతీష్,తదితరులు విజేతలను అభినందించారు. ఈ కార్యక్రమంలో టి. లలిత, ఎం. వి. రమ, సంధ్యారాణి, దాట్ల సంధ్య, రజని, పుష్పలత, కె. ప్రకాష్, పేరాల వెంకటేశ్వర్లు, అరుణ్ చంద్, ఎన్.రాజేంద్ర వర్ధన్, కె. రాంబాబు తదితర న్యాయవాదులు పాల్గొన్నారు.

## వివేకానందుని 161వ జయంతి.

- పాల్గొన్న మోటార్ వెహికిల్ ఇన్స్పెక్టర్ సంగం వెంకట పుల్లయ్య.



**సి కే న్యూస్ సత్తుపల్లి ప్రతినిధి మునీర్.** జాతీయ యువజన దినోత్సవం మరియు సృజన సాహితీ సమాఖ్య ఆవిర్భావ దినోత్సవాన్ని శుక్రవారం స్థానిక విశ్వశాంతి విద్యాలయం లో సృజన సాహితీ సమాఖ్య సంయుక్తంగా ఈ కార్యక్రమాన్ని నిర్వహించింది.
విద్యార్థులకు ఈ సందర్భంగా వివేకానందుని జీవిత చరిత్రపై ప్రశ్నావళిని ఇచ్చి సమాధానాలు రాయించారు. ముఖ్య అతిధిగా మోటార్ వెహికిల్ ఇన్స్పెక్టర్ సంగం వెంకట పుల్లయ్య మాట్లాడుతూ విద్యార్థులు, యువతకు వివేకానందుని జీవితం ఆదర్శమని అన్నారు.భారతదేశ ఔన్నత్యాన్ని ప్రపంచ వ్యాప్తంగా చాటిచెప్పిన మహనీయుడు స్వామి వివేకానందుడని అన్నారు.పోటీల విజేతలకు బహుమతులు,భగవద్గీత పుస్తకాలు బహుమతులుగా అందచేసారు. ఈ కార్యక్రమంలో సృజన నిర్వాహకులు రామకృష్ణ, మధుసూదన రాజు, విశ్వశాంతి విద్యాలయం వ్యవస్థాపకులు పసుపులేటి నాగేశ్వరరావు,విద్యార్థులు పాల్గొన్నారు.

## ప్రియాంక గాంధీ పుట్టినరోజు వేడుకలు.



**సి కె న్యూస్ సత్తుపల్లి ప్రతినిధి మూనిర్.**కాంగ్రెస్ పార్టీ జాతీయ నాయకురాలు,జాతీయ కాంగ్రెస్ పార్టీ జనరల్ సెక్రటరీ ప్రియాంక గాంధీ పుట్టినరోజు వేడుకలు రాష్ట్ర కాంగ్రెస్ నాయకులు డాక్టర్ మట్టా దయానంద్ ఆధ్వర్యంలో సత్తుపల్లి కాంగ్రెస్ పార్టీ ఆఫీస్ లో కేక్ కట్ చేసి పుట్టినరోజు వేడుకల ను ఘనంగా నిర్వహించినారు.సత్తుపల్లి నియోజకవర్గం ప్రజలు కాంగ్రెస్ శ్రేణులు నాయకులు ప్రియాంక గాంధీ కి పుట్టినరోజు శుభాకాంక్షలు తెలిపినరు.

## నూతన సంవత్సర 2024 క్యాలెండర్ ను ఆవిష్కరించిన ఎమ్మెల్యే కుంభం అనిల్ కుమార్ రెడ్డి....



**సి కే న్యూస్ యాదాద్రి భువనగిరి జిల్లా ప్రతినిధి (సంపత్) జనవరి 12** భువనగిరి పట్టణం లో నీ స్థానిక జలీల్ పుర లో గల ఖదిమ్ జామియా ఇస్లామియా అరేబియా స్కూల్ యొక్క నూతన సంవత్సర 2024 క్యాలెండర్ నీ శుక్రవారం రోజున భువనగిరి శాసనసభ్యులు కుంభం అనిల్ కుమార్ రెడ్డి ఆవిష్కరించారు.ఈ సందర్భంగా అనిల్‌కుమార్‌రెడ్డి మాట్లాడుతూ..కాంగ్రెస్ ప్రభుత్వం మైనారిటీల అభివృద్ధి సంక్షేమానీకి కట్టుబడి ఉందన్నారు మైనార్టీలకు అభ్యున్నతికి విద్య, ఉద్యోగ రంగాల్లో 4శాతం రిజర్వేషన్లు కల్పించామని,భువనగిరి అసెంబ్లీ నియోజకవర్గంలో కూడా మైనార్టీల అభివృద్ధి, సంక్షేమానికి చర్యలు తీసుకుంటామన్నారు. జలీల్ పురా స్కూల్ లో విద్యార్థుల యొక్క భవిష్యత్తును ఉజ్వనంగా మార్చడానికి పాఠశాల కమిటీ యొక్క కృషిని వారు కొనియాడారు.విద్యాభివృద్ధికి మెరుగైన చర్యలు తీసుకుంటున్నారని.విద్యతోనే అభివృద్ధి సాధ్యమని కమిటీ సేవలను వారు అభినందించారు.విద్యాసంస్థల స్థిరత్వానికి,విద్యార్థుల్లో విద్యాప్రవృత్తి పెంపొందించేందుకు చర్యలు తీసుకుంటామని అన్నారు.ఈ సందర్భంగా కమిటీ అధ్యక్షుడు మహమ్మద్ ఇక్బాల్ చౌదరి, ప్రధాన కార్యదర్శి మహమ్మద్ కాజీమ్ అహ్మద్, కోశాధికారి మహమ్మద్ రహీముద్దీన్,గౌరవాధ్యక్షులు మహమ్మద్ ముస్తాక్ చౌదరి,మహమ్మద్ అత్తావుర్ రహమాన్,ఉపాధ్యక్షుడు మహమ్మద్ ముస్తఫా ఖాద్రీ, కార్యదర్శులు,మహమ్మద్ ఇక్బాల్,అబ్దుల్ గఫార్ చౌదరి, కమిటీ సలహాదారు ముహమ్మద్ ఉస్మాన్ చౌదరి, ముహమ్మద్ సలాహుద్దీన్,ముహమ్మద్ అమీరుద్దీన్ చౌదరి, ముహమ్మద్ రెహ్మాన్ షరీఫ్ కమిటీ సభ్యులు ముహమ్మద్ రుక్నుద్దీన్ , ముహమ్మద్ నాసిర్, ముహమ్మద్ షుజావుద్దీన్ , ముహమ్మద్ ఆతీక్ అహ్మద్, సమీర్ ,మహమ్మద్ అఫ్రోజ్, ముహమ్మద్ బుర్హాన్, మహమ్మద్ ఇంతియాజ్, ముహమ్మద్ అమీర్ ,సల్మాన్ తదితరులు పాల్గొన్నారు

## రాష్ట్ర మంత్రివర్యులను. బోనగిరి ఎమ్మెల్యేని కలిసిన.

• అరూరు గ్రామం. కాంగ్రెస్ పార్టీ జిల్లా నాయకులు మండల నాయకులు.





**సి కె న్యూస్ వలిగొండ మండలం ప్రతినిధి బాలరాజు జనవరి 12.** యాదాద్రి భువనగిరి జిల్లా వలిగొండ మండల పరిధిలోని ఆరూరు గ్రామానికి చెందిన కాంగ్రెస్ పార్టీ నాయకులు
ఈ రోజు తెలంగాణ రాష్ట్ర %= ఠ దీ% , సినిమాటోగ్రఫీ మంత్రి శ్రీ కోమటిరెడ్డి వెంకటరెడ్డి ని మర్యాదపూర్వకంగా.కలిసి అరూరు గ్రామ అభివృద్ధి విషయాలను వివరించిన యాదాద్రి భువనగిరి జిల్లా డిసిసి ఉపాధ్యక్షులు వాకిటి అనంత రెడ్డి ,ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ అరూరు గ్రామ శాఖ అధ్యక్షులు బుర్ర నరసింహ, అరూరు గ్రామం ఉపసర్పంచ్ సుక్క ముత్యాలు, జనరల్ సెక్రటరీ కోడితాల కరుణాకర్, ఉపాధ్యక్షులు బండారు మహిపాల్ రెడ్డి, కొప్పుల బాలరాజు,దమర అనంత చారి,నల్ల సత్తయ్య,నల శ్రీను,మెగులయ, యూత్ కాంగ్రెస్ అధ్యక్షుడు రేక మచ్చ గిరి మొదలగువారు పాల్గొన్నారు.

# స్వామి వివేకానంద జీవన విధానం, బోధనలు యావత్ ప్రపంచానికి మార్గదర్శకం....





• భువనగిరి శాసనసభ్యులు కుంభం అనిల్ కుమార్ రెడ్డి

**సి కే న్యూస్ యాదాద్రి భువనగిరి జిల్లా ప్రతినిధి (సంపత్) జనవరి 12 :**స్వామి వివేకానంద జీవన విధానం, బోధనలు యావత్ ప్రపంచానికి మార్గదర్శకమని భువనగిరి శాసనసభ్యులు కుంభం అనిల్ కుమార్ రెడ్డి అన్నారు.శుక్రవారం నాడు స్వామి వివేకానంద జన్మదినం పురస్కరించుకొని ప్రభుత్వ జూనియర్ కళాశాల వద్ద గల ఆయన విగ్రహానికి జిల్లా కలెక్టర్ హనుమంతు కే.జెండగే తో కలిసి పూలమాలలు వేసి నమస్సుమాంజలి అర్పించారు.ఈ సందర్భంగా శాసనసభ్యులు మాట్లాడుతూ.... స్వామి వివేకానంద జీవన విధానం, ఆయన బోధనలు యావత్ ప్రపంచానికే మార్గదర్శమని, భారతదేశ ఔన్నత్యాన్ని ప్రపంచానికి చాటిన మహోన్నత వ్యక్తి అని అన్నారు.జిల్లా కలెక్టర్ హనుమంతు కే. జెండగే మాట్లాడుతూ...స్వామి వివేకానంద మాటలు రాబోయే తరాలకు అత్యంత స్ఫూర్తినిచ్చే సూక్తులని,గమ్యం చేరేవరకు విశ్రమించవద్దని, అలుపెరుగని ప్రయత్నాలతోనే గెలుపును నిర్దేశించుకోవచ్చునని అన్న అయన మాటలు ఎప్పటికీ అనుసరణీయమని అన్నారు.కార్యక్రమంలో జిల్లా రెవిన్యూ అదనపు కలెక్టర్ ఏ.భాస్కర్ రావు, జిల్లా స్థానిక సంస్థల అదనపు కలెక్టర్ జి.వీరారెడ్డి, అసిస్టెంట్ పోలీస్ కమిషనర్ ఎస్.వెంకట్ రెడ్డి, జిల్లా యువజన సంక్షేమ అధికారి ధనంజనేయులు, మున్సిపల్ కమిషనర్ నాగిరెడ్డి, స్థానిక యం.పి.పి. నరాల నిర్మల, పర్వతారోహకురాలు అన్విత రెడ్డి, జిల్లా అధికారులు, యువతి యువకులు,ఎన్సీసీ క్యాడెట్లు,ప్రజలు పాల్గొన్నారు.

# యూనిటీ ఫార్మసీ కళాశాలలో ఘనంగా ఫ్రెషర్స్ డే వేడుకలు...






**సి కే న్యూస్ యాదాద్రి భువనగిరి జిల్లా ప్రతినిధి (సంపత్) జనవరి 12:**పట్టణ శివారులోని రాయగిరి ప్రాంతంలో ఉన్న యూనిటీ ఫార్మసీ కళాశాలలో ఫ్రెషర్స్ డే వేడుకలు ఘనంగా జరిగాయి. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా విచ్చేసిన కళాశాల చైర్మన్ ఏ ప్రభాకర్ రెడ్డి గారు మాట్లాడుతూ విద్యార్థిని విద్యార్థుల చదువులోనే కాకుండా ఇతర నైపుణ్యాలపై దృష్టి పెట్టాలని, నూతన ఆవిష్కరణలకు నాంది పలకాలని, అప్పుడే ఈనాటి పోటి యుగంలో ఉన్నత స్థాయిలో ఉంటారని వివరించారు, ఈ కార్యక్రమంలో విద్యార్థి విద్యార్థుల నృత్యాలు పాటలు అందరిని అలరించాయి..ఈ కార్యక్రమంలో ఫార్మసి కళాశాల ప్రిన్సిపాల్ డాక్టర్ అంపటి శ్రీనివాస్, కళాశాల డైరెక్టర్ గోవర్ధన్ రెడ్డి ,పీజీ కళాశాల ప్రిన్సిపాల్ డాక్టర్ ఎమ్మెస్ సరిత ఉపాధ్యాయ బృందం ఇమ్మడి రాజీవ్ ,ఎండి ఇస్మాయిల్,అమర్నాథ్, పి. నాగరాజ్, ఏ ప్రియాంక, పావని, భాను సుధా, సాహితీ రెడ్డి ,అహ్మద్, ఏ ఓ సునీత రెడ్డి, ఏ.కృష్ణ, రవీందర్ , మల్లేష్ విద్యార్థిని విద్యార్థులు పాల్గొని ఈ కార్యక్రమాన్ని విజయవంతం చేశారు.

## నేడు ధర్మాజీగూడెంలో సంక్రాంతి సందర్భంగా ఘనంగా క్రికెట్ క్రీడోత్సవాలు

• గ్రామ మాజీ ఉపసర్పంచ్ బత్తుల శ్రీహరి



**సీకే న్యూస్ చౌటుప్పల్ మండల ప్రతినిధి ( శ్రీనివాస్) జనవరి 12:**చౌటుప్పల్ మండలం ధర్మాజీ గూడెం గ్రామంలో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో బ్లాక్ కాంగ్రెస్ ప్రధాన కార్యదర్శి బత్తుల శ్రీహరి మాట్లాడుతూ.. గ్రామ యువకులకు సంక్రాంతి శుభాకాంక్షలు తెలియజేశారు. ప్రతి నూతన సంవత్సర సంక్రాంతి పర్వదినాలలో 5 సంవత్సరాల నుండి యువకులు వయసులో నిమిత్తం లేకుండా సుమారు 70 మంది పాల్గొని టీములుగా ఏర్పాటు చేసుకొని క్రికెట్ క్రీడోత్సవాలు ఘనంగా జరుపుకోవడం అభినందనీయమన్నారు. జిల్లాలోనే ఇంత ఘనంగా రాజకీయాలకతీతంగా స్వచ్ఛందంగా పాల్గొని క్రీడలు జరుపుకునే ఏకైక గ్రామం ధర్మోజిగూడెం అని అన్నారు. గ్రామంలోని ప్రముఖులు యువకులకు ఆర్థికంగా చేయూతనిస్తున్న వారికి ప్రత్యేక ధన్యవాదాలు తెలియజేశారు. రాబోయే రోజులలో ధర్మోజిగూడెం గ్రామం క్రీడాస్ఫూర్తికి జిల్లాలోనే ఒక ప్రత్యేక స్థానం సాధించాలని యువకులను కోరారు. జనవరి 13,14 తేదీలలో జరిగబోయే ధర్మోజిగూడెం గ్రామ క్రికెట్ స్టేడియంలోకి క్రీడాకారులు, సందర్శకులు పాల్గొని పండుగ పర్వదినాలలో ఆహ్లాదకరంగా, ఫైనల్ క్రీడలు ఆసక్తికర ఉత్కంఠ బరితంగా జరిగి బహుమతులు అందుకుంటున్న క్రీడాకారులను ప్రోత్సహించటానికి ప్రతీ ఒక్కరూ పాల్గొనాలని కోరారు.

# అప్రెంటీస్ షిప్ మేళాను సద్వినియోగపర్చుకోండి

• జనరల్ మేనేజర్ దుర్గం రామచందర్




**సీ కే న్యూస్ భద్రాద్రి కొత్తగూడెం జిల్లా ప్రతినిధి, ( సాయి కౌశిక్),జనవరి 12,** ఈ నెల 18న హైదరాబాద్ లో బోర్డు ఆఫ్ అప్రెంటిస్ ట్రైనింగ్, మినిస్ట్రీ ఆఫ్ ఎడ్యుకేషన్, జి ఓ ఎ మరియు డిపార్ట్మెంట్ ఆఫ్ టెక్నాలజీ ఎడ్యుకేషన్, ( డి టి ఇ), తెలంగాణ రాష్ట్రం ఆధ్వర్యంలో నిరుద్యోగ ఇంజనీరింగ్ ఆఫ్ ఇంజనీరింగ్ మరియు డిప్లొమా యువత కోసం అప్రెంటిస్ షిప్ మేళా 18 జనవరి 2024 నాడు 9.00 ఉదయం నుంచి 05.00 సాయంత్రం వరకు అన్వర్ ఉల్ ఉలూమ్ కాలేజీ, న్యూ మల్లేపల్లి, హైదరాబాద్ 500001 నందు నిర్వహించ బడనుంది.

2019 నుండి 2023 సంవత్సరాలలో పాస్ ఐన అభ్యర్థులు మాత్రమే అర్హులుగా నిర్వహించబడే ఒకేషనల్ అప్రెంటిస్ షిప్ మేళా లో తగిన అర్హతలు గల మణుగూరు ఏరియా లోని సింగరేణి ఉద్యోగుల పిల్లలు, ప్రాజెక్టు ప్రభావిత మరియు పునరావాస గ్రామాల యువతి యువకులు ఈ నెల 18న అన్వర్ ఉల్ ఉలూమ్ కాలేజీ, న్యూ మల్లేపల్లి, హైదరాబాద్ కేంద్రం లో హాజరు కావాల్సినదిగా తెలియజేయడమైనది. అప్రెంటిస్షిప్ ఫెయిర్లో పాల్గొనే విద్యార్థులు యూజర్ ఐడి మరియు పాస్వర్డ్ని పొందడానికి తమ పేరును %ఝఝ.అఫ్ం. వంబుపుతీఅశీఅ.ప్రశీజ.అఅ% వెబ్సైట్ లో నమోదు చేసుకోవాలి. అలాగే అప్రెంటిస్ షిప్ మేళాలో పాల్గొనే అభ్యర్థులు 4 కాపీల ఎన్ఏటిఎస్ ఎన్రోల్మెంట్ ఫార్మ్ ను, ఒరిజినల్ విద్యార్హతల సర్టిఫికెట్స్ ను, క్యాస్ట్ సర్టిఫికేట్ ను, ఆధర్ సెర్టిఫికేట్ ను 4 పాస్ పోర్ట్ సైజ్ ఫోటోలను, 04 సెట్ల బయో డేటా ఫార్మ్ లను, వెంట తీసుకొని రాగలరు. ఒక సంవత్సర శిక్షణ కాలంలో నిర్దేశించిన స్టైపెండ్, ఇంజనీరింగ్, నాన్ ఇంజనీరింగ్ గ్రాడ్యుయేట్లకు ప్రతి నెల రూ.9,000/- మరియు డిప్లొమా హోల్డర్ లకు ప్రతి నెల రూ.8000/- స్టైఫెండ్ అందజేయబడును. అభ్యర్థులు సొంత ఖర్చుల మీదనే మేళాలో పాల్గొనవలసి ఉంటుంది. కావున తగిన అర్హతలు, ఆసక్తి గల అభ్యర్థులు ఈ అప్రెంటిస్ షిప్ మేళా ను సద్వినియోగ పర్చుకోవలసిందిగా మణుగూరు ఏరియా సింగరేణి కాలరీస్ ఏరియా జనరల్ మేనేజర్ దుర్గం రామచందర్ తెలియజేశారు.

ఎస్ సి సి ఎల్ నందు అప్రెంటిస్షిప్ షిష్ కొరకు అభ్యర్థులు www.scclmines.com/apprenticeship వెబ్సైట్ లో ఆన్లైన్ లో తమ దరఖాస్తులను ది:09.01.2024 నుండి ది: 24.01.2024 తేదీ సాయంత్రం 5.00 గంటల లోగా నమోదు చేసుకోవాలి. హార్డ్ కాపీలను సంతకం చేసిన ప్రింట్ కాపీలను తమ ఏరియాలోని మైన్స్ ఒకేషనల్ ట్రైనింగ్ సెంటర్ లలో ఈ నెల 24వ తేదీ సాయంత్రం 5.00 గంటల లోపు అందిందాలి లేదా హైదరాబాద్ అప్రెంటీస్ షిప్ మేలా లోని ఎస్ సి సి ఎల్ కౌంటర్ లో కూడా సమర్పించవచ్చు అని తెలియజేశారు.

## యూసఫ్ మెమోరియల్ క్రికెట్ కప్ పోటీలు ప్రారంభం.

ప్రారంభించిన ఎస్సై రాజ్ కుమార్-బట్టా విజయ్ గాంధీ..




**సీ కే న్యూస్ భద్రాద్రి కొత్తగూడెం జిల్లా ప్రతినిధి, ( సాయి కౌశిక్),జనవరి 12,**బూర్గంపహాడ్ మండల పరిధిలో ప్రతియేటా తమ చిరకాల ఆత్మీయ మిత్రుడు "యూసఫ్" జ్ఞాపికగా నిర్వహించే మెమోరియల్ క్రికెట్ కప్ పోటీలను నేడు బూర్గంపహాడ్ జూనియర్ కాలేజ్ వేదికగా..... ముఖ్య అతిథులు సబ్ ఇన్స్పెక్టర్ రాజ్ కుమార్ మరియు మాజీ జడ్పీటీసీ బట్టా విజయ్ గాంధీ చేతులమీదుగా అట్టహాసంగా ప్రారంభించారు. ఈ కార్యక్రమంలో గౌరవ అతిథులుగా స్థానిక సర్పంచ్ సిరివరపు స్వప్న - స్థానిక ప్రజాప్రతినిధులు- నాయకులు-పలుసేవాసంఘాల ప్రతినిధులు-క్రీడా మేనేజ్మెంట్ సభ్యులు- క్రీడాకారులు-అభిమానులు తదితరులు పాల్గొన్నారు.

## సింగనబోయిన మల్లేశంకి జన్మదిన శుభాకాంక్షలు తెలిపిన ట్రస్మ జిల్లా అధ్యక్షులు జలంధర్ రెడ్డి...



సి కే న్యూస్ యాదాద్రి భువనగిరి జిల్లా ప్రతినిధి (సంపత్) జనవరి 12:భువనగిరి పట్టణానికి చెందిన ప్రముఖ విద్యావేత్త, గీతాంజలి,శ్రీ గాయత్రి, రాఘవేంద్ర ఇంటర్ కళాశాల ప్రిన్సిపల్, ప్రైవేట్ జూనియర్ కళాశాల రాష్ట్ర నాయకులు సింగన బోయిన మల్లేశం జన్మదిన సందర్భంగా వారి కార్యాలయమునకు వెళ్లి పూలమాలవేసి,శాలువాతో సత్కరించి,కేక్ కట్ చేసి శుభాకాంక్షలు తెలిపిన ట్రస్మ జిల్లా యాదాద్రి భువనగిరి జిల్లా అధ్యక్షులు పగిడాల జలంధర్ రెడ్డి.ఈ కార్యక్రమంలో విజ్ఞాన్ గ్రూప్ ఆఫ్ స్కూల్స్ కరెస్పాండెంట్ పగిడాల పురేందర్ రెడ్డి,అధ్యాపకులు డి. సత్యనారాయణ,రాము తదితరులు పాల్గొన్నారు.

## గ్రామ పంచాయితీ వాటర్ మెన్ కుటుంబానికి బియ్యం అందజేసిన ఎరుకల వెంకటేష్ గౌడ్.......



సి కే న్యూస్ యాదాద్రి భువనగిరి జిల్లా ప్రతినిధి (సంపత్) జనవరి 12:యాదాద్రి భువనగిరి జిల్లా తుర్కపల్లి మండలంలోని దత్తాయపల్లి గ్రామానికి చెందిన గ్రామ పంచాయితీ వాటర్ మెన్ పోతరాజు కిష్టయ్య సతీమణి పోతరాజు లచ్చమ్మ ఇటీవల అనారోగ్యంతో బాధపడుతూ మరణించగా దత్తాయపల్లి గ్రామ మాజీ ఉప సర్పంచ్ ప్రస్తుత తుర్కపల్లి మండల కాంగ్రెస్ పార్టీ కార్యనిర్వాహక అధ్యక్షుడు, మాజీ ఉప సర్పంచ్ల ఫోరం జిల్లా అధ్యక్షులు ఎరుకల వెంకటేష్ గౌడ్ శుక్రవారం నాడు మృతుని నివాసానికి వెళ్లి కుటుంబ సభ్యులను పరామర్శించి. మనోధైర్యం కల్పించారు. అనంతరం వెంకటేష్ గౌడ్ పితృమూర్తి అయిన సిపిఎం నాయకులు కీర్తి శేషులు కామ్రేడ్ ఎరుకల కుమారస్వామి గౌడ్ జ్ఞాపకార్థంగా 50 కిలోల బియ్యాన్ని కుటుంబ సభ్యులకు అందజేశారు.ఈ కార్యక్రమంలో దేవరుప్పల బాలయ్య,ద్యానబోయిన వెంకటేష్, కొడారి పరమేష్,ఆవుల సత్తయ్య,పోతరాజు లక్ష్మి నర్సయ్య, బాలయ్య, యాద గిరి,గణేష్,రాజు,కరుణాకర్,వెంకటేష్,లతో పాటు కుటుంబ సభ్యులు. బంధుమిత్రులు. తదితరులు పాల్గొన్నారు.....

## రాష్ట్ర రగ్బీ అసోసియేషన్ అధ్యక్షునిగా చేగుంట.కర్ణం గణేష్ రవికుమార్ ఏకగ్రీవ ఎన్నిక



సి కే న్యూస్ చేగుంట రిపోర్టర్ కొండి శ్రీనివాస్ జనవరి 12 :ఈ రోజు హైదరాబాద్ కాచిగూడ జీ.హెచ్.యం.సి గ్రౌండ్ లో జరిగిన రాష్ట్ర రగ్బీ అసోసియేషన్ ఎన్నికలలో రాష్ట్ర అధ్యక్షునిగా కర్ణం గణేష్ రవికుమార్ ను 16 జిల్లాల ప్రతినిధులు ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు.ఈ ఎన్నిక బైలాస్ ప్రకారం నాలుగు సంవత్సరాలు కొనసాగుతుందని,ఈ ఎన్నికలలో రిజిస్టర్ అయిన 25 జిల్లాలకు గాను 16 జిల్లాల ప్రతినిధులు పాల్గొనగా అందరి ఏకాభిప్రాయం ప్రకారం అధ్యక్షునిగా ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు.ఈ సందర్భంగా గణేష్ రవికుమార్ మాట్లాడుతూ గత ఎనిమిది సంవత్సరాలుగా రగ్బీ ఆట కోసం విశేష కృషి చేసినందుకు గాను అధ్యక్షునిగా ఏకగ్రీవంగా ఎన్నుకున్నారని,అలాగే రాష్ట్ర క్రీడాకారులు అంతర్జాతీయ స్థాయిలో పతకాలు సాధించే దిశగా కృషి చేస్తానని,రాష్ట్ర క్రీడాకారులను ఆసియా,ఆఫ్రో ఏషియన్,ఒలింపిక్ క్రీడల్లో పాల్గొని పతకాలు సాధించే దిశగా కృషి చేస్తానని అందుకు అవసరమైన వసతుల ఏర్పాటుకు పాటుపడతానని అన్నారు.,నా గెలుపుకు వెన్నంటి ఉండి ప్రోత్సహించిన ప్రతిక్కరికి ధన్యవాదములు తెలుపుతున్నట్టు ఆయన అన్నారు.గణేష్ రవికుమార్ రాష్ట్ర అధ్యక్షునిగా ఎన్నికైనందుకు హర్షం వ్యక్తం చేసినవారిలో జిల్లా క్రీడా, యువజన అధికారి నాగరాజు,పి.ఈ.టి ల సంఘం అధ్యక్షుడు పెద్ద నాగరాజు,యోగ అసోసియేషన్ ప్రధాన కార్యదర్శి భుజగేందర్ రెడ్డి,సేపక్ తక్ర ప్రధాన కార్యదర్శి సురేష్,అథ్లెటిక్స్ ప్రధాన కార్యదర్శి మధు,జూడో అసోసియేషన్ ప్రధాన కార్యదర్శి మాధవరెడ్డి,హ్యాండ్బాల్ ప్రధాన కార్యదర్శి మహిపాల్,కబడ్డీ ప్రధాన కార్యదర్శి రమేష్,సైక్లింగ్ ప్రధాన కార్యదర్శి యాదగిరి,మల్లీశ్వరి,రితీశ్,మహేష్,వెంకటేష్,తదితరులు ఉన్నారు.

## పోలీస్ కమిషనర్ సునీల్ దత్ ని కలిసిన ఎమ్మెల్యే డాక్టర్ రాగమయి దయానంద్.



సీకే న్యూస్ సత్తుపల్లి ప్రతినిధి మునీర్.ఖమ్మం జిల్లా పోలీస్ కమిషనర్ సునీల్ దత్ %ఖూూ% ని శుక్రవారం సత్తుపల్లి నియోజకవర్గ ఎమ్మెల్యే డాక్టర్ మట్ట రాగమయి ,మట్టా దయానంద్ ఖమ్మంలోని వారి ఛాంబర్ లో మర్యాదపూర్వకంగా కలిసి పుష్పగుచ్ఛం అందజేసినరు.

# గ్రామాల అభివృద్ధి కాంగ్రెస్ ప్రభుత్వం తోనే సాధ్యం....ప్రభుత్వ విప్ బీర్ల ఐలయ్య.





సి కే న్యూస్ యాదాద్రి భువనగిరి జిల్లా ప్రతినిధి (సంపత్) జనవరి 12 :గ్రామాల అభివృద్ధి కాంగ్రెస్ ప్రభుత్వంతోనే సాధ్యమవుతుందని బీర్ల ఐలయ్య అన్నారు.శుక్రవారం రోజు యాదగిరిగుట్ట మండలం లోని వంగపల్లి,చిన్న కందుకూరు,బహుపేట,తాళ్ల గూడెం గ్రామల్లో పలు అభివృద్ధి కార్యక్రమల్లో ప్రభుత్వ విప్ ఎమ్మెల్యే బీర్ల ఐలయ్య పాల్గోన్నారు.వంగపల్లి గ్రామంలో రైతు వేదిక భవనం,అనంతరం గ్రామపంచాయతీ వ్యాపార సముదాయ భవనం ప్రారంభించి,అంగన్వాడి భవననిర్మాణానికి శంకుస్థాపన చేశారు.చిన్న కందుకూరు గ్రామంలో రజక సంఘ భవనం,మండల పరిషత్ ప్రాథమిక పాటశాల భవనం,గ్రామంలో నెల కొల్పిన సిసి కెమెరాలను ప్రారంభించారు.బహుపేట గ్రామంలో రెండు సిసిరోడ్ల నిర్మాణానికి శంకుస్థాపన చేశారు.తర్వాత స్వామి వివేకానంద విగ్రహన్నీ ఆవిష్కరించారు,అనంతరం కురుమ సంఘ ఏర్పాటు చేసిన సన్మానం కార్యక్రమంలో పాల్గొన్నారు.తాల్లగూడెం గ్రామంలో గౌడ సంఘ భవనాన్ని ప్రారంభించారు.ఈ సందర్భంగా బీర్ల ఐలయ్య గారు మాట్లాడుతూ ప్రభుత్వం అందిస్తున్న ఆరు గ్యారెంటీలను ప్రతి లబ్ధిదారుడికి అందజేయడం కోసం కృషి చేస్తున్నామన్నారు.గ్రామాల్లో అత్యవసరమైన పనులకు ఎస్టిమేషన్ చేయిస్తే నిధులు తీసుకొస్తామన్నారు.పార్టీలకు అతీతంగా గ్రామాన్ని అభివృద్ధి చేసుకోవాలని కోరారు.చిన్న కందుకూరు గ్రామంలో నిధులు లేకున్నా గ్రామస్థులు కలసి సీసీ కెమెరాలును ఏర్పాట్లు చేసుకోవడం చాలా గొప్ప విషయమన్నారు.ఆలేరు నియోజకవర్గంలోని అన్ని గ్రామాల్లో సీసీ కెమెరాలు ఏర్పాటు చేసుకోవాలని తెలిపారు.ఒక సీసీ కెమెరా వంద మంది పోలీసులతో సమానమని బీర్ల అన్నారు.

## ఎం.పి అభ్యర్థిగా తనకు అవకాశం ఇవ్వాలి సీనియర్ కాంగ్రెస్ పార్టీ.

- కాంగ్రెస్ పార్టీ నాయకుడు శంకర్ నాయక్.



సీ కే న్యూస్ భద్రాద్రి కొత్తగూడెం జిల్లా ప్రతినిధి, ( సాయి కౌశిక్),జనవరి 12, రానున్న పార్లమెంటరీ ఎన్నికల్లో కాంగ్రెస్ పార్టీ తరపున మహబూబాబాద్ ఎం.పి అభ్యర్థిగా తనకు అవకాశం ఇవ్వాలని కోరిన సీనియర్ కాంగ్రెస్ పార్టీ నాయకుడు డాక్టర్ శంకర్ నాయక్. భద్రాచలం, పినపాక, ఇల్లందు నియోజక వర్గాల నుంచి బంజార కమ్యూనిటీ కి చెందిన తనకు అవకాశం ఇస్తే ఎంపీ గా గెలిచి తీరుతానని మీడియా సమావేశంలో తెలిపిన డాక్టర్ శంకర్ నాయక్.గత అసెంబ్లీ ఎన్నికలలో కాంగ్రెస్ పార్టీ అభ్యర్థులు జిల్లా లో గెలవడానికి తన వంతు కృషి చేశానని ఆ నమ్మకంతోనే తనకు మహబూబ్ బాద్ ఎంపీ సీటు కేటాయించాలని కోరిన డాక్టర్ శంకర్ నాయక్. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు...

## కోర్టు ప్రాంగణంలో విజయవంతంగా ముగ్గుల పోటీలు.



సీ కే న్యూస్ భద్రాద్రి కొత్తగూడెం జిల్లా ప్రతినిధి, ( సాయి కౌశిక్),జనవరి 12,గణతంత్ర దినోత్సవం సందర్భంగా కొత్తగూడెం బార్ అసోసియేషన్ ఆధ్వర్యంలో జరుగుతున్న క్రీడా సాంస్కృతిక పోటీల్లో భాగంగా శుక్రవారం నాడు కోర్టు ప్రాంగణంలో ముగ్గుల పోటీలు నిర్వహించారు.

మొత్తం 24 మంది మహిళా న్యాయవాదులు మరియు కోర్టు సిబ్బంది పాల్గొన్న ఈ పోటీల్లో యశోద, యాస మౌనిక లకు ప్రథమ బహుమతి, మీనాకుమారి కి ద్వితీయ బహుమతి, లీలావతి కి త్రితీయ బహుమతి లభించింది. ప్రిన్సిపల్ సీనియర్ సివిల్ జడ్జ్ జి. భానుమతి, జ్యునియర్ సివిల్ జడ్జి బి. రామారావు, మహిళా ప్రతినిధి ఏ.మనోరమ, జి.ప్రమీల ఈ పోటీలకు న్యాయ మూర్తులుగా వ్యవహరించారు. ఎగ్జిక్యూటివ్ కమిటీ సభ్యురాలు జి.కె.అన్నపూర్ణ, ఎస్. భానుప్రియ ముగ్గుల పోటీ కార్యక్రమాన్ని నిర్వహించగా బార్ అసోసియేషన్ అధ్యక్షుడు రమేష్ కుమార్ మక్కడ్, క్రీడా సాంస్కృతిక కార్యదర్శి పిట్టల రామారావు పర్యవేక్షించారు. పోటీదారులు వేసిన ముగ్గులను అదనపు జిల్లా జడ్జి షాం పరిశీలించారు.

## న్యాయవాదుల వాల్ క్యాలెండర్ ఆవిష్కరణ.



సీ కే న్యూస్ భద్రాద్రి కొత్తగూడెం జిల్లా ప్రతినిధి, ( సాయి కౌశిక్),జనవరి 12,ఆల్ ఇండియా లాయర్స్ యూనియన్ భద్రాద్రి కొత్తగూడెం జిల్లా కమిటీ ముద్రించిన 2024 సంవత్సరపు న్యాయవాదుల వాల్ క్యాలెండర్ ను జిల్లా ప్రధాన న్యాయమూర్తి వసంత్ పాటిల్, తెలంగాణ బార్ కౌన్సిల్ సభ్యులు, ఐలు రాష్ట్ర అధ్యక్షులు కొల్లి సత్యనారాయణ ఆవిష్కరించారు.

కొత్తగూడెం బార్ అసోసియేషన్ లైబ్రరీ హాలులో శుక్రవారం నాడు జరిగిన ఈ క్యాలెండర్ ఆవిష్కరణ సభలో జిల్లా జడ్జి పాటిల్ వసంత్ మాట్లాడుతూ ఐలు క్యాలెండర్ ముద్రించి న్యాయవాదులకు ఉచితంగా పంపిణీ చేయటాన్ని అభినందించారు. కొల్లి సత్యనారాయణ మాట్లాడుతూ ప్రస్తుత పరిస్థితుల్లో న్యాయవాదుల కర్తవ్యాన్ని బోధించారు. బార్ అసోసియేషన్ అధ్యక్షుడు, ఐలు జిల్లా కార్యదర్శి రమేష్ కుమార్ మక్కడ్ అధ్యక్షతన జరిగిన ఈ కార్యక్రమంలో ఐలు నేషనల్ కౌన్సిల్ సభ్యులు జలసూత్రం శివరాం ప్రసాద్, జిల్లా అధ్యక్షుడు యం.వీ.ప్రసాద రావు, రాష్ట్ర కార్యదర్శి పొనుగోటి కిషన్ రావు, కొత్తగూడెం కోర్టు కమిటీ అధ్యక్ష కార్యదర్శులు కటికం పుల్లయ్య, కిలారు పురుషోత్తం, జిల్లా నాయకులు అరికాల రవి కుమార్, గడిదేసి కాంతయ్య, జీ. కే. అన్నపూర్ణ, సాదిక్ పాషా, రావిలాల రామారావు, దూదిపాల రవి కుమార్ బార్ అసోసియేషన్ ఉపాధ్యక్షుడు దుంద్ర రమేష్, క్రీడా కార్యదర్శి పిట్టల రామారావు, బార్ లో సీనియర్ సభ్యులు వట్టికొండ సురేష్ బాబు, జె.గోపి కృష్ణ, తోట మల్లేశ్వరరావు, బార్ అసోసియేషన్ మాజీ అధ్యక్షులు అనుబ్రోలు రాం ప్రసాద్, లక్కినేని సత్యనారాయణ, న్యాయవాదులు తెల్లబోయిన రమేష్, మిట్టపల్లి నర్సింహారావు, తదితరులు పాల్గొన్నారు.

## సంక్రాంతికి ఊరెళు తున్నారా.. జరభద్రం.!.

- పోలీసు శాఖ వారి సూచనలు పాటించి దొంగతనాలు నియంత్రణ కు జిల్లా ప్రజలు సహకరించాలి.
- అనుమానిత వ్యక్తుల కదలికలను గమనించి, పోలీసులకు సమాచారం ఇవ్వాలి.
- జిల్లా ఎస్పీ రోహిత్ రాజు.



సీ కే న్యూస్ భద్రాద్రి కొత్తగూడెం జిల్లా ప్రతినిధి, ( సాయి కౌశిక్),జనవరి 12,సంక్రాంతి పండగ దృష్ట్యా చాలా మంది దూర ప్రయాణాలు చేస్తుంటారు. ఇదే అదనుగా దొంగలు చేతివాటం ప్రదర్శిస్తారు. ఊళ్లకు వెళ్లే వారు అప్రమత్తంగా ఉండాలని, ముందస్తుగా తగిన జాగ్రత్తలు తీసుకోవాలని జిల్లా ఎస్పీ రోహిత్ రాజు ప్రజలకు సూచించారు. చోరీల నియంత్రణకు అన్ని చర్యలు చేపట్టామని, ప్రజలను అప్రమత్తం చేస్తున్నామని, రాత్రి వేళల్లో గస్తీ ని ముమ్మర%శీ% చేశామని ఈ విషయంలో జిల్లా పరిధిలోని ప్రజలు కూడా జాగ్రత్తలు తీసుకోని పోలీసు వారికి సహకరించాలని సూచించారు.

**సంక్రాంతికి ఊరెళ్లే వారికి జిల్లా పోలీసు వారి సూచనలు.**

- దూర ప్రాంతాలకు వెళ్లేవారు తమ ఇంటి చిరునామా, ఫోన్ నెంబర్‌ను సంబంధిత పోలీసు స్టేషన్ అధికారులకు తెలపాలి. దీంతో వారి వివరాలను రిజిస్టర్‌లో నమోదు చేసుకుని ఊర్లెళ్లిన వారి ఇళ్లపై నిఘాను ఏర్పాటు చేస్తామని తెలిపారు.
- ఇంట్లో బంగారు నగలు, నగదు ఉంటే వాటిని బ్యాంకు లాకర్లలో భద్రపరుచుకోవడం క్షేమం లేదా ఎక్కువ రోజులు ఊళ్లకు వెళ్లేవారు విలువైన వస్తువులను వెంట తీసుకెళ్లాలి.
- ఊరు వెళ్తున్నప్పుడు పక్కింటి వారికి ఇంటి పరిసరాలను గమనించాలని చెప్పాలి.
- మెయిన్ డోర్ కు తాళం వేసి వెళ్ళేటప్పుడు ఆ యొక్క తాళం కనిపించకుండా డోర్ కర్టెన్స్ ఏర్పాటు చేసుకోవాలి.
- వీలైతే హెూం అలారం సిస్టం ను ఏర్పాటు చేసుకుంటే బాగుంటుంది.
- విలువైన వస్తువులను స్కూటర్ డిక్కీల్లో, కారులలో పెట్టడం చేయరాదు.
- ద్విచక్రవాహనాలు, కారులను ఇంటి ఆవరణలోనే పార్కింగ్ చేయాలి, రోడ్లపై నిలుపరాదు.
- బీరువా తాళాలను ఇంట్లో ఉంచరాదు, తమతోపాటే తీసుకెళ్లాలి.
- గ్రామాలకు వెళ్లే వారు ఇంట్లో ఏదో ఒక గదిలో లైటు వేసి ఉంచాలి.
- విలువైన వస్తువుల సమాచారాన్ని,వ్యక్తిగత ఆర్థిక విషయాలను ఇతరులకు చెప్పకూడదు.
- ఆరుబయట వాహనాలకు హాండిల్ లాక్ తో పాటు వీల్ లాక్ చేసుకునేలా జాగ్రత్తలు తీసుకోవాలి.
- వాచ్ మెన్ లేదా సీసీ కెమెరాలను ఏర్పాటు చేసుకోవడం మంచిది.
- ఇళ్లకు తాళాలు వేసి ఊర్లకు వెళ్లేటప్పుడు చుట్టు పక్కల వారికి లేదా స్థానిక పోలీస్ స్టేషన్‌కు ఖచ్చితంగా సమాచారం అందించండి.
- అనుమానాస్పదంగా తమ వీధుల్లో తిరిగే కొత్త వ్యక్తుల కదలికలపై 100 డయల్ లేదా దగ్గరలో ఉన్న పోలీస్ స్టేషన్ లో సమాచారం ఇవ్వాలి.

# పురోగతిలో ఉన్న అభివృద్ధి పనులను వెంటనే పూర్తి చేయాలి.....





● జిల్లా కలెక్టర్ హనుమంతు కే.జెండగే

సి కే న్యూస్ యాదాద్రి భువనగిరి జిల్లా ప్రతినిధి (సంపత్) జనవరి 12 :పురోగతిలో ఉన్న అభివృద్ధి పనులను వెంటనే పూర్తి చేయాలని జిల్లా కలెక్టర్ హనుమంతు కే.జెండగే అధికారులను ఆదేశించారు.శుక్రవారం నాడు అయన కాన్ఫరెన్స్ హాల్లో (డి.ఎం.ఎఫ్.టి.) జిల్లా మినరల్ ఫండ్ ట్రస్ట్ పనులు,చౌటుప్పల్ క్లస్టర్ రూర్బన్ పనులకు సంబంధించిన ఆర్డబ్ల్యూఎస్, పంచాయతీరాజ్, ఇరిగేషన్, రోడ్లు, విద్య, వైద్యం, విద్యుత్ తదితర పూర్తికాని అభివృద్ధి పనులకు సంబంధించిన పనులు ఏ దశలలో ఉన్నాయో వివరాలు తెలుసుకున్నారు. జిల్లా మినరల్ ఫండ్ ట్రస్ట్ 747 పనులకు సంబంధించి 410 పనులు పూర్తి అయ్యాయని, మిగతా పనులు పూర్తి కావలసి ఉందని, అలాగే రూర్బన్ సంబంధించి 11 పనులు పూర్తి కావలసి ఉన్నాయని, పనులను సకాలంలో పూర్తిచేసి ఉపయోగం లోకి తేవాలని ఈ సందర్భంగా ఎగ్జిక్యూటివ్ ఏజెన్సీలను ఆదేశించారు.కార్యక్రమంలో జిల్లా గ్రామీణ అభివృద్ధి అధికారి నాగిరెడ్డి, పంచాయతీరాజ్ ఈఈ వెంకటేశ్వర్లు, జిల్లా నీటిపారుదల అధికారి నరసింహ, నీటిపారుదల శాఖ డి.ఇ. ఖుర్షిద్, విద్యుత్ శాఖ డి.ఇ. మల్లికార్జున్, ఇంజనీరింగ్ అధికారులు పాల్గొన్నారు.

## సర్వాయి పాపన్న మోకు దెబ్బ తుర్కపల్లి మండల ఏకగ్రీవం ఎన్నిక.....

అధ్యక్షులుగా నాగరాజు గౌడ్...



సి కే న్యూస్ యాదాద్రి భువనగిరి జిల్లా ప్రతినిధి (సంపత్) జనవరి 12 :సర్వాయి పాపన్న మోకు దెబ్బ తుర్కపల్లి మండల అధ్యక్షులుగా నాగరాజు గౌడ్ ఏకగ్రీవం ఎన్నికయ్యారు.. ఈ సందర్భంగా నాగరాజు మాట్లాడుతూ....నన్ను ఎన్నిక చేసినందుకు రాష్ట్ర అధ్యక్షులు జెక్కే వీరస్వామి గౌడ్,యాదాద్రి భువనగిరి జిల్లా కార్యదర్శి బైరి విశ్వనాథం గౌడ్ ,ఆలేరు మండల అధ్యక్షులు పోతుగంటి సంపత్ సంపత్ కుమార్ గౌడ్ నాకు తుర్కపల్లి మండల అధ్యక్ష పదవి ఇచ్చినందుకు వారికి కృతజ్ఞతలు తెలిపారు.మన గౌడ సంఘం హక్కుల కోసం నిరంతరం పోరాటం చేస్తానని వారు తెలిపారు.

## వివేకానందుడు అందరికీ ఆదర్శం

● భద్రాద్రి కొత్తగూడెం జిల్లా కోర్టులో ఘనంగా స్వామి వివేకానంద జయంతి.



సీ కే న్యూస్ భద్రాద్రి కొత్తగూడెం జిల్లా ప్రతినిధి, ( సాయి కౌశిక్),జనవరి 12,

కొత్తగూడెం బార్ అసోసియేషన్ మరియు న్యాయవాద పరిషత్ సంయుక్త ఆధ్వర్యంలో స్వామి వివేకానంద జయంతి వేడుక భద్రాద్రి కొత్తగూడెం జిల్లా కోర్టు ప్రాంగణంలో శుక్రవారం జరిగింది.ఈ కార్యక్రమంలో ముఖ్య అతిథిగా జిల్లా జడ్జ్ పాటిల్ వసంత్ ప్రసంగిస్తు, స్వామి వివేకానంద అందరికీ ఆదర్శనీయమని తెలిపారు. ప్రపంచ సభలలో వివేకానందుడి ప్రసంగాన్ని వివిధ దేశ ప్రతినిధులు కొనియాడిన విధానాన్ని తెలిపారు. న్యాయవాద పరిషత్ జిల్లా ప్రెసిడెంట్ రాంప్రసాదరావు మాట్లాడుతూ వివేకానందుడు చెప్పినటువంటి "మందలో ఒకడిగా కాదు, వందలో ఒకడిగా ఉండాలి" అన్న సూక్తిని గుర్తు చేశారు.

ఈ కార్యక్రమానికి బార్ ప్రెసిడెంట్ రమేష్ కుమార్ అధ్యక్షత వహించగా బార్ ఈసీ సభ్యులు రమేష్, రామారావు, సంతోష్, యుగంధర్, మనోరమ మరియు న్యాయవాద పరిషత్ భాద్యులు రామచంద్రారెడ్డి, వేణు వాసు రావు, విటల్ సీనియర్ న్యాయవాదులు సురేష్ బాబు, బార్ కౌన్సిల్ ఆఫ్ ఇండియా సభ్యులు కొల్లి సత్యనారాయణ, లక్కినేని సత్యనారాయణ, రామ్మూర్తి, గోపికృష్ణ ఇతర సీనియర్ మరియు జూనియర్ న్యాయవాదులు పాల్గొన్నారు.

## వివేకానంద జీవితాన్ని ఆదర్శంగా తీసుకోవాలి


● బార్ అసోసియేషన్ అధ్యక్షుడు వాకిటి నరసింహారెడ్డి



సికె న్యూస్ చౌటుప్పల్ మండల ప్రతినిధి (శ్రీనివాస్) జనవరి 12:స్వామి వివేకానంద జీవితాన్ని ప్రతి ఒక్కరూ ఆదర్శంగా తీసుకోవాలని బార్ అసోసియేషన్ అధ్యక్షుడు వాకిటి నరసింహారెడ్డి అన్నారు. చౌటుప్పల్ మున్సిపల్ కేంద్రంలో శుక్రవారం ఆయన విలేకరులతో మాట్లాడారు. పాఠశాల విద్య నుంచే స్వామి వివేకానంద జీవిత చరిత్రను ప్రవేశపెట్టాలన్నారు. వివేకానందుని సూక్తులను ప్రతిరోజు విద్యార్థులకు బోధించాలన్నారు. నేటి యువత చెడు వ్యసనాలకు బానిసలు కాకుండా సన్మార్గంలో పయనించేందుకు వివేకానందుని సూక్తులు ఎంతో ఉపయుక్తంగా ఉంటాయన్నారు. ఆయన చెప్పిన ప్రేరణ సూక్తులను విద్యార్థి దశ నుంచే బోధించాలన్నారు. ప్రతి ఒక్కరిని వివేకానందుని ప్రేరణ సూక్తులు ఆలోచింపజేసేలా ఉన్నాయని, తద్వారా యువత తాము సాధించే లక్ష్యం దిశగా పైనుంచి ఎందుకు తోడ్పడతాయన్నారు. వివేకానంద జీవితాన్ని ప్రతి ఒక్కరూ ఆదర్శంగా తీసుకోవాలని, తాము తెలుసుకున్న సారాంశాన్ని పిల్లలు స్నేహితులు కుటుంబ సభ్యులకు బాధ్యతగా వివరించాలని సూచించారు.

## ఏసీబీకి చిక్కిన రవాణా శాఖ అధికారి...






సి కే న్యూస్ యాదాద్రి భువనగిరి జిల్లా ప్రతినిధి (సంపత్) జనవరి 12:భువనగిరి జిల్లా రవాణాశాఖ అధికారి సురేందర్ రెడ్డి రూ. 5 వేలు లంచం తీసుకుంటూ శుక్రవారం ఏసీబీకి చిక్కాడు.పోచంపల్లి కాప్రాయపల్లికి చెందిన ప్రవీణ్ నేషనల్ పర్మిట్ కోసం దరఖాస్తు చేసుకున్నాడు.కాగా అతని వద్ద అధికారి లంచం డిమాండ్ చేశారు.బాధితుడి సమాచారంతో సోదాలు నిర్వహించిన అధికారులు లంచం తీసుకుంటుండగా పట్టుకున్నారు. కేసు నమోదు చేసి కోర్టుకు తరలిస్తున్నట్లు ఏసీబీ నల్గొండ డీఎస్పీ శ్రీనివాస్ రావు తెలిపారు.

## మేడారం జాతరకు దీటుగా ముస్తాబవుతున్న బెల్ట్ షాపులు

● "జాతీయ జాబితాలో చేరెందుకు చేరువలో ఉన్న వనదేవతలైన సమ్మక్క,సారలమ్మ, జాతర.!"
● "మేడారం చేరే" జాతీయ రహదారులపై, రోడ్డుకి ఇరువైపులా వెలుస్తున్న బెల్ట్ షాపుల సంగతేంటి.?"
● "వాజేడు, ఏటూరునాగారం, మంగపేట, కన్నయిగుడెం, తాడ్వాయి, పస్ర,గోవిందరావుపేట, ములుగు"
● "మండలాలలో బెల్ట్ షాపులలో దర్శనమిస్తూ చలామణి అవుతున్న మద్యం ఏ వైన్స్ ప్రోత్సాహంతో నడుస్తున్నాయి"



"ములుగు జిల్లా సి కె న్యూస్ ప్రతినిధి భార్గవ్"

తెలంగాణ రాష్ట్ర వ్యాప్తంగా కుంభమేళగా పేరుగాంచిన వనదేవతలైన సమ్మక్క-సారలమ్మ మేడారం జాతరకు, తెలంగాణ రాష్ట్ర వ్యాప్తంగానే కాకుండా, ఇతర రాష్ట్రాల నుంచి భారీగా భక్తులు తరలి వస్తారు. అన్న విషయం మనందరికీ తెలిసిందే, ఇతర రాష్ట్రాల నుంచి వచ్చేవారు తెలంగాణ రాష్ట్రానికి అతిధులుగా భావించి భక్తుల వసతికి, భక్తుల బాగోగులను, పరివేక్షించాల్సిన ప్రభుత్వం జాతర సమయంలో జరుగుతున్న ఆకస్మిక రహదారుల యాక్సిడెంట్లలో ఎందుకు ప్రతి రెండేళ్లకు ఒకసారి జరుగుతున్న జాతర పనులలో ప్రభుత్వం ఎందుకు విఫ్లమవుతుంది. దర్శన ప్రయాణంలో ప్రాణాలు కోల్పోవడానికి గల కారణం ఏంటి.? విచ్చలవిడిగా అడ్డు అదుపు లేకుండా జాతీయ మార్గాలలో చలామణి అవుతున్న మధ్యమే" కారణమా.? తెలంగాణ అంటే తినడం, తాగడం, జల్సా చేయడమే" అన్న, అపోహకు తెలంగాణ ప్రభుత్వం కొమ్ముకాస్తుందాబీ భక్తి శ్రద్దలతో హృదయ శుద్ధితో చేయవలసిన పూజా కార్యక్రమాలు కాస్త, ప్రభుత్వం నిర్లక్ష్యం వల్లే వనదేవతలు అంటే మందు, ముక్క, అన్నట్టుగా ప్రవర్తించే తీరును మార్చాలి అంటూ హిందూ దేవాలయ సంఘాలు మీడియా ముఖంగా పలుమార్లు వ్యాఖ్యానించినప్పటికీ. ఇతర మతాలవారు హేళన చేసే విధంగా కాకుండా ఈసారైనా మేడారం జాతరలో అక్రమ వ్యాపారాలు జరగకుండా సక్రమంగా ఇతర రాష్ట్రాల నుంచి అధిక సంఖ్యలో కదిలి వస్తున్న భక్తులలో మహిళలను గుర్తించి. భక్తుల భక్తిశ్రద్ధలకు భంగం కలిగించకుండా జాతరను ఏర్పాటు చేయాలంటూ. గిరిజన సంఘాలు వాపోతున్న పరిస్థితులు ములుగు జిల్లా వ్యాప్తంగా నెలకొన్నాయి. జాతర పేరు చెప్పుకొని మద్యం సిండికేట్ చేసే దందాకు బ్రేకులు వేయాలంటూ మహిళా సంఘాలు ఆరోపిస్తున్నాయి. మేడారం జాతర పనులను ప్రారంభిస్తున్నామని. వేల లక్షల రూపాయలు ఖర్చు పెడుతున్నామని. ప్రభుత్వాలు కమిటీ వేసుకొని ప్రచారం చేసుకోవడం కాదు. మేడారం జాతర సమయంలో ప్రభుత్వ నిర్లక్ష్యం వల్ల కోల్పోయే ప్రతి ప్రాణానికి ప్రభుత్వమే బాధ్యత వహించాలి అంటూ, మానవ హక్కుల సంఘాలు పలికే వాతావరణం ములుగు జిల్లా వ్యాప్తంగా నెలకొంది.

## సర్పంచులతో సిఐ బండారి.కుమార్ సమావేశం

### రైతులు పంటల రక్షణ కొరకు కరెంటు తో కూడిన ఫెన్సింగ్ వేయొద్దు

సీకే న్యూస్ ములుగు జిల్లా వెంకటాపురం మండల ప్రతినిధి ప్రశాంత్. జనవరి 12:ములుగు జిల్లా వెంకటాపురం మండలం సిఐ బండారి.కుమార్ ఆధ్వర్యంలో మండల పరిధిలోని 18 గ్రామ పంచాయతీలకు సంబంధించిన సర్పంచులతో వెంకటాపురం పోలీస్ స్టేషన్ పరిధిలో సమావేశాన్ని నిర్వహించడం జరిగింది.ఈ సందర్భంగా సిఐ మాట్లాడుతూ..ముఖ్యంగా అడవి జంతువుల నుంచి రక్షణ కోసం కొంత మంది రైతులు పంట పొలాలకు కరెంటుతో కూడిన ఫెన్సింగ్ వేయడం జరుగుతుందని ఎవరైనా రైతులు రాత్రి వేళలో వారి పంట పొలాల దగ్గరికి వెళ్లే క్రమంలో అట్టి కరెంటు షాక్ గురై మరణించే అవకాశం ఉందని అన్నారు.ఇటీవల కాలంలో ములుగు మండలంలోని ఒక రైతు రాత్రి వేళలో పంటపొలాలకు వెళుతున్న క్రమంలో కరెంటు ఫెన్సింగ్ షాక్కు గురై మరణించడం జరిగిందని రైతులు ఎవరు కూడా అడవి జంతువుల నుంచి రక్షణ కోసం పంట పొలాలకు కరెంటుతో కూడిన ఫెన్సింగ్ వేయకూడదని అన్నారు.అలా ఎవరైనా చేసినట్లయితే వారి పైన చట్టరీత్య చర్యలు తీసుకొనబడుతాయని,ఇట్టి విషయాన్ని గ్రామాలలో రైతులందరికీ తెలియజేయ వలసిందిగా గ్రామ సర్పంచులందరినీ సిఐ కోరడం జరిగింది.అదేవిధంగా గ్రామాలలో జరిగే నేరాలను అరికట్టేందుకు ప్రతి గ్రామ పరిధిలో సీసీ కెమెరాలు ఏర్పాటు చేయుటకు సహకరించాలని,సిసి కెమెరాల ప్రాముఖ్యత గురించి వివరించడం జరిగింది. సంక్రాంతి పండుగ సందర్భంగా ఎవరైనా ఊర్లకు వెళ్ళినట్లయితే వారందరూ కూడా విలువైన వస్తువులను సక్రమంగా భద్రపరుచుకోవాలని మండల ప్రజలను కోరడమైనది.గ్రామాలలో జరిగే కోడి పందాల గురించి పేకాటల గురించి గుడుంబా తయారీ అమ్మకదారుల గురించి గంజాయి వినియోగం అమ్మకం దారుల గురించి వెంకటాపురం పోలీసు వారికి ఎప్పటికప్పుడు సమాచారం అందించాలని వెంకటాపురం మండల పరిధిలోని సర్పంచులందరినీ కోరారు.ఈ కార్యక్రమంలో ఎస్సై అశోక్ వెంకటాపురం సిబ్బంది పాల్గొనడం జరిగింది.



## చేగుంటకు.ఇచ్చిన మాట నెరవేర్చిన ఆరోగ్యశాఖ మంత్రి





సీ కే న్యూస్ చేగుంట రిపోర్టర్ కొండి శ్రీనివాస్ జనవరి 12 :

చేగుంట లో జరిగిన ప్రజా పాలన కార్యక్రమంలో చేగుంట కాంగ్రెస్ పార్టీ నాయకులు, గ్రామ నాయకులు, యువకులు క్రీడా ప్రణాంగం కావాలని దుబ్బాక నియోజవర్గ కాంగ్రెస్ పార్టీ ఇంఛార్జి చెరుకు శ్రీనివాస్ రెడ్డి ఆధ్వర్యంలో, మాకు క్రీడా ప్రాంగణానికి, స్థలం ఉంది కానీ సరైన వసతులు లేవని ఆరోగ్య శాఖ మంత్రివర్యులకు వినతి పత్రం ఇవ్వడం జరిగింది, దానికి వెంటనే అందించి.ఈరోజు దుబ్బాక నియోజకవర్గ కాంగ్రెస్ పార్టీ ఇంచార్జ్ మేరకు. ఆరోగ్యశాఖ మంత్రి ప్రొసీడింగ్ కాపీని నేడు చేగుంట లో నిర్వహించిన ప్రెస్ మీట్ లో చెరుకు శ్రీనివాస్ రెడ్డి మండల్ కు యువతకు క్రీడా గ్రౌండ్ కొరకు 8. లక్షల 40వేల ప్రెసిడెంట్ కపిని అందజేయడం జరిగింది. చెరుకు శ్రీనివాస్ రెడ్డి మాట్లాడుతూ నేను చేసినటువంటి ఇంటింటి పాదయాత్రలో ప్రజలు నాతో చెప్పిన విషయం ఏమిటంటే చేగుంటలో పబ్లిక్ టాయిలెట్స్ కావాలని శుక్రవారం మార్కెట్కు వచ్చే మహిళలకు ఇబ్బంది అవుతుందని . టాయిలెట్స్ మంజూరు చేయాలని వారు కోరారు దానికి స్పందించి. ప్రభుత్వం దృష్టికి తీసుకెళ్తానని చేపడం జరిగింది వారు ప్రజాపాలన కార్యక్రమంలో ఇచ్చిన మాట ప్రకారం మంజూరు చేసినందుకు, మండల కాంగ్రెస్ పార్టీ తరఫున, చేగుంట పట్టణ ప్రజల తరఫున, చెరుకు శ్రీనివాస్ రెడ్డికి.మరియు. ఆరోగ్యశాఖ మంత్రి రాజనర్సింహ. గారికి కృతజ్ఞతలు తెలుపడం జరిగింది,,ఈ కార్యక్రమంలో మండల్ కాంగ్రెస్ పార్టీ ఉపాఅధ్యక్షులు మాసాయిపేట శ్రీనివాస్, మండల్ జనరల్ సెక్రెటరీ .కొండి శ్రీనివాస్, మొజామిల్, సర్పంచ్ కాషా బోయినా భాస్కర్, మండల్ ఎస్సె సెల్ అధ్యక్షుడు స్టాలిన్ నర్సింలు, మండల యువనాయకుడు. సంద్రగు శ్రీకాంత్.ఎస్టీ సెల్ ఫకీర్ నాయక్, సోషల్ మీడియా కోఆర్డినేటర్ మోహన్ నాయక్, కిసాన్ సెల్. చౌదరి శ్రీనివాస్ సేవాదళ్ పుర్ర ఆగం, సీనియర్ నాయకులు బల్ రెడ్డి, ఫిషర్ మెన్ సోమ వెంకట్ కన్యారాం సతీష్, మహేష్ రాజు సల్మాన్ కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు

## తెలుగు సాంప్రదాయాలకు సంస్కృతికి కళలకు ప్రతీక భోగి, సంక్రాంతి,కనుమ పండుగలు

- శ్రీగాయత్రి విద్యాసంస్థలలో భోగి సంక్రాంతి కనుమ సంబరాలు



**సి కె న్యూస్ చౌటుప్పల్ మండల ప్రతినిధి (శ్రీనివాస్) జనవరి 12:**భోగి సంక్రాంతి కనుమ పండుగ సందర్భంగా శుక్రవారం శ్రీ గాయత్రి విద్యాసంస్థల కరస్పాండెంట్ భీమిడి సుభాష్ రెడ్డి ముందుగా భోగి మంటలు వెలిగించారు.. ఆ తర్వాత విద్యార్థులతో భోగి మంటల చుట్టూ విద్యార్థులతో కలిసి నృత్యాలు వేశారు. తరువాత పండుగను ఉద్దేశించి భోగి పండుగ అందరికీ దక్షిణాయానంలో పడిన కష్టాలు, సమస్యలన్నీ భోగి మంటల రూపంలో అగ్ని దేవుడికి సమర్పించి రాబోయే ఉత్తరాయణ కాలంలో సుఖసంతోషాలను ప్రసాదించాలనే పరమార్థమే భోగి పండుగ విశిష్టత అని, సంక్రాంతి పండుగ ధాన్యరాశులకి సంపదలకి ప్రతీక అని శ్రీ గాయత్రి విద్యాసంస్థల కరస్పాండెంట్ భీమిడి సుభాష్ రెడ్డి అన్నారు. అలాగే పండగ సందర్భంగా విద్యార్థులకు రంగవల్లులు, క్రికెట్ పోటీలు నిర్వహించారు. ఆ తర్వాత గాలిపటాలను విద్యార్థులతో కలిసి ఎగురవేశారు. ఈ రంగవల్లులు మన తెలుగు సాంప్రదాయాలకు కళలకు సంస్కృతికి వన్నె తెచ్చే కనులపండుగ ఈ సంక్రాంతి పండుగని అన్నారు. అలాగే విద్యార్థుల కళలను ప్రతిభాపాటవాలను వెలికి తీసే అరుదైన పండగ సంక్రాంతి అని అలాగే రంగవల్లుల, క్రికెట్ పోటీలో గెలుపొందిన విద్యార్థులకు నగదు బహుమతులు అందించారు. ఈ కార్యక్రమంలో గాయత్రి విద్యా సంస్థల చైర్మన్ బండారు మయూర్ రెడ్డి , కరస్పాండెంట్ భీమిడి సుభాష్ రెడ్డి , డిగ్రీ ప్రిన్సిపాల్ చెన్నగాని ఆంజనేయులు, ఇంటర్మీడియట్ ప్రిన్సిపాల్ ఆదినారాయణ , పాఠశాల ఇంచార్జ్ త్రిషాలదేవి , అధ్యాపకులు, ఉపాధ్యాయులు మరియు విద్యార్థిని విద్యార్థులు పాల్గొన్నారు.

## మారేపల్లి మల్లా రెడ్డి జూనియర్ కళాశాలలో ఘనంగా జాతీయ యువజన దినోత్సవ వేడుకలు




**సి కె న్యూస్ చౌటుప్పల్ మండల ప్రతినిధి (శ్రీనివాస్) జనవరి 12:**స్థానిక మెయిన్ రోడ్డు నందుగల మారేపల్లి మల్లా రెడ్డి జూనియర్ కళాశాల నందు స్వామి వివేకానందుని జయంతి సందర్భంగా జాతీయ యువజన దినోత్సవ వేడుకలు ఘనంగా నిర్వహించారు. మల్లికార్జున విద్యా సంస్థల చైర్మన్ మారేపల్లి మల్లా రెడ్డి అధ్యక్షతన జరిగిన ఈ కార్యక్రమంలో ఇంటర్మీడియట్ మొదటి మరియు రెండవ సంవత్సరం చదువుతున్న విద్యార్థులు పాల్గొన్నారు. ఈ సందర్భంగా కళాశాల కరెస్పాండెంట్ ధరణి రెడ్డి మాట్లాడుతూ వివేకానందుని బాట యువతకు ఆదర్శప్రాయమని, అకుంఠిత దీక్షతో కష్టపడి విద్యార్థులు తమ భవిష్యత్తును తీర్చిదిద్దుకోవాలని ఆకాంక్షించారు. ఈ సందర్భంగా పలువురు కళాశాల విద్యార్థులు చేసిన ప్రసంగాలు విశేషంగా అలరించాయి. ఈ కార్యక్రమంలో విద్యానగర్ బ్రాంచ్ ప్రిన్సిపాల్ లక్ష్మీదేవి, కళాశాల ప్రిన్సిపాల్ సుధీర్, లెక్చరర్స్, పాఠశాలల ఉపాధ్యాయులు, విద్యార్థుల తల్లిదండ్రులు పాల్గొని కార్యక్రమాన్ని జయప్రదం చేశారు.

## భువనగిరి ఎమ్మెల్యే కుంభ ం అనిల్ కుమార్ రెడ్డి ని కలిసిన వేములకొండ గ్రామ శాఖ నాయకులు.



**సి కె న్యూస్ వలిగొండ మండలం ప్రతినిధి బాలరాజు జనవరి 12.** యాదాద్రి భువనగిరి జిల్లా వలిగొండ మండల పరిధిలోని వేములకొండ గ్రామానికి చెందిన కాంగ్రెస్ పార్టీ గ్రామ శాఖ నాయకులు కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు పులిపలుపుల రాములు. గౌడ్. వలిగొండ ఆప్షన్ నెంబర్ షేక్ రసూల్. మాజీ సర్పంచి కృష్ణమూర్తి. గ్రామ శాఖ అధ్యక్షులు ఎరుపుల వెంకటేశం. మరియు కార్యకర్తలు పాల్గొని ఎమ్మెల్యేని శాలువాతో సన్మానం చేసి గ్రామంలోని కొన్ని సమస్యలను ఎమ్మెల్యేకు వివరించారు ఎమ్మెల్యే వారితో గ్రామాభివృద్ధికి కృషి చేస్తానని మాట ఇచ్చినారు ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ నాయకులు పాల్గొన్నారు.

## ప్రధాన ఉపాధ్యాయుని సస్పెన్షన్

**సీకే న్యూస్ సత్తుపల్లి ప్రతినిధి మునీర్.**స్థానిక పాత సెంటర్ లో గల ప్రాథమిక పాఠశాలలో ప్రధాన ఉపాధ్యాయునిగా పనిచేస్తున్న చిత్తలూరి ప్రసాద్ సస్పెన్షన్ కు గురయ్యారు. విధి నిర్వహణలో అలసత్వం కారణంగా జిల్లా అధికారులు గురువారం నాడు సస్పెండ్ చేసినట్లు ఎం.ఈ.ఓ రాములు తెలిపారు. పాఠశాల ప్రధానోపాధ్యాయునిగా ఇష్టానుసారం పాఠశాల పిల్లలను విహారయాత్రకు తీసుకెళ్లడం, పై అధికారుల అనుమతి లేకుండా పాఠశాలకు సెలవు ప్రకటించడం, పాఠశాల ఆవరణలో సన్మానాలు చేయడం తదితర అంశాలను పరిగణనలోకి తీసుకొని చర్యలు తీసుకున్నట్లు రాములు తెలిపారు. చిత్తలూరు ప్రసాద్ తో పాటు జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల ఉద్యోగి వేము రత్నాకర్ ను డిప్యూషన్ పై తల్లాడ మండలం కుర్నవల్లి గ్రామానికి బదిలీ చేసినట్లు తెలిపారు.

# మొక్కు మొక్కుబడిగా సర్వ సభ్య సమావేశం

- వ్యవసాయ అధికార్ని నిలదీసిన బర్లగూడెం సర్పంచ్ నర్సింహా మూర్తి
- గిరిజన గురుకులాన్ని ఎందుకు తరలించారని నిలదీత

**సీకే న్యూస్ ములుగు జిల్లా వెంకటాపురం మండల ప్రతినిధి ప్రశాంత్ జనవరి 12 :**
ములుగు జిల్లా నూగూరు వెంకటాపురం మండలంలోని ప్రతి మూడు నెలలకు ఒకసారి జరిగే మండల పరిషత్ సమావేశం లో ప్రజా సమస్యలను చర్చించాల్సి ఉంటుంది. కానీ ప్రజా సమస్యల పైన సభలో చర్చ జరగక పోవడం శోచనీయం. శుక్రవారం వెంకటాపురం మండల పరిషత్ కార్యాలయం లో సర్వ సభ్య సమావేశం ఎంపీపీ చెరుకూరి సతీష్ కుమార్ అధ్యక్షతన జరిగింది. అధికారులు అందరు ఎందుకు హాజరు కాలేదని బర్లగూడెం సర్పంచి కొర్స నర్సింహా మూర్తి సభా ఎంపీడీ ఓ అడ్డురి బాబు ని అడిగారు. అందుకు ఆయన అందరికి ఆహ్వానం ఇచ్చినట్లు తెలిపారు. మండల వస్తరణ అధికారి తమ ప్రగతి నివేదిక గురించి చెప్పారు. బర్లగూడెం సర్పంచి నర్సింహా మూర్తి మాట్లాడుతూ ఎరువుల దుకాణాల్లో గడువు ముగిసిన ఎరువులను, పురుగు ముందులను కొంతమంది వ్యాపారులు ఏజెన్సీ లో చదువు లేని రైతులకు విక్రయిస్తున్నారని మండల విస్తరణ అధికారిగా వాటిని ఎందుకు అరికట్టడం లేదని వ్యవసాయ అధికారి గుంటక నర్సింహారావుని ప్రశ్నించారు. గ్రామలలో రైతు సదస్సులు ఏర్పాటు చేసి వ్యవసాయం లోని ఆధునిక మెలుకువలు నేర్పించక పోవడం లో అంతర్యం ఏమిటన్నారు. ఇప్పటివరకు ఎన్నిసార్లు ఎరువుల దుకాణాలను తనిఖీ చేశారని, ఎన్ని కేసులు పెట్టారో



ప్రజలకు తెలపాలని ఆయన సభలో పట్టు పట్టినారు. దీనితో వ్యవసాయ అధికారి సమాధానం చెప్పక పోగా మౌనంగా ఉండిపోయారు. పండించిన వడ్లు అమ్ము కునే విదంగా కొనుగోలు కేంద్రాలు ఏర్పాటు చేయక పోవడం తో రైతులు ఇబ్బందులు పడుతున్నట్లు తెలియజేశారు. మండలంలో బడి మానేసిన విద్యార్థుల సంఖ్యన ఎందుకు పెరుగుతున్నాయో కారణాలు తెలపాలని మండల విద్యా శాఖా అధికారి వెంకటేశ్వర్లు ని నర్సింహా మూర్తి ప్రశ్నించగా విద్యాశాఖ అధికారి సమాధానం చెప్పక పోవడం తో సభ్యులు అంత సభలో విద్యా శాఖా తీరు పైన అసహనం వ్యక్తం చేశారు. గ్రామాల్లో యువత గంజాయి కి అలవాటు పడి తమ జీవితాలను నాశనం చేసుకుంటున్నట్లు నర్సింహా మూర్తి సభ దృష్టికి తీసుకుపోగా సభా అధ్యక్షులు సతీష్ కుమార్ స్పందిస్తూ పోలీసులకు తెలియజేసి తక్షణమే అరికట్టే విధంగా చర్యలు తీసుకుంటామని అన్నారు. అంగన్వాడీ ప్రాజెక్ట్ అధికారిని శిరీష తమ శాఖకు సంబందించిన ప్రగతి నివేదిక చదివి వినిపించారు. మండలం లోని పదకొండు మంది అనాథ పిల్లలకు ఒక్కొక్కరికి నాలుగు వేల రూపాయలు ప్రభుత్వం ఇస్తున్నట్లు తెలిపారు. శామ్ మ్యామ్ పిల్లల సంఖ్య తగ్గించే ప్రయత్నం చేయాలని ప్రాజెక్ట్ అధికారిని ని కోరినారు. పాలెం వాగు ప్రాజెక్ట్ ఇంజనీరింగ్ అధికాలు సర్వ సభ్య సమావేశానికి రాక పోవడం తో సభ్యులు అంత అసంతృప్తి వ్యక్తం చేశారు.

## ఆలేరు ప్రాంత ప్రజాతంత్ర ఉద్యమ చరిత్రలో చిరస్థాయిగా నిలిచిపోయిన వ్యక్తి కామ్రేడ్ మొరిగాడి. యాదగిరి



- ఎంఏ ఇక్బాల్ సిపిఎం జిల్లా కమిటీ సభ్యులు

**సి కే న్యూస్ యాదాద్రి భువనగిరి జిల్లా ప్రతినిధి (సంపత్) జనవరి 12 :**శుక్రవారం రోజున కామ్రేడ్ మొరిగాడి యాదగిరి గారి వర్ధంతి సభ టీఎన్జీవో భవనంలో జరిగింది మొరిగాడి యాదగిరి గారి చిత్రపటానికి పూలమాలవేసి ఘనంగా నివాళులర్పించారు. ఈ సందర్భంగా సిపిఎం పట్టణ కార్యదర్శి పార్టీ జిల్లా కమిటీ సభ్యులు
ఎంఏ ఇక్బాల్ మాట్లాడుతూ..ఆలేరు ప్రాంతంలో కార్మికులు కర్షకులు పేదల కోసం జరిగిన ప్రజాతంత్ర ఉద్యమాలలో మొరిగాడి యాదగిరి గారి పాత్ర అమోఘమైనదని ఆయన అన్నారు యాదగిరి గారు నిరంతరం కార్మికులు కర్షకులు పేదలు పడుతున్న కష్టాలను తొలగించడం కోసం అన్ని వర్గాలు కలిసికట్టుగా ఉద్యమించాలని కోరుకునే వ్యక్తి అని అన్నారు.ఆయన ఈ ప్రాంతంలో గీత కార్మికుల సమస్యల పరిష్కారం కోసం ఉద్యమాలు నిర్వహించి ఉమ్మడి జిల్లాలోనే ఆలేరు ప్రాంతంలో బలమైన గీత కార్మిక సంఘం నిర్మాణం చేశారని అన్నారు కమ్యూనిస్టులు కేవలం ఓట్లు సీట్ల కోసం పాకులాడే పార్టీలు కాదని నిరంతరం ప్రజల కోసం పనిచేస్తూ మార్క్సిజం లేనినిజం అంతిమ లక్ష్యాలైన సమసమాజ స్థాపన కోసం ముందుకు నడవవలసిన బాధ్యత కమ్యూనిస్టులకు




ఉందని నమ్మిన వ్యక్తి ఈ ప్రాంతంలో కార్మికులు కర్షకులు పేదలు సమస్యలపై నిరంతరం బలమైన పోరాటాలు నిర్మించడమే మొరిగాడి యాదగిరి కి నిజమైన నివాళి అని అన్నారు. ఈ కార్యక్రమంలో సిఐటియు పట్టణ కన్వీనర్ మొరిగాడి రమేష్,మండల కన్వీనర్ సంఘీ రాజు, డివైఎఫ్ఐ నాయకులు బోనగిరి గణేష్,వడ్డెమాను విప్లవ్, మొరిగాడి యాదగిరి గారి కుమారులు మొరిగాడి విజయ్ కుమార్,మొరిగాడి అజయ్ కుమార్,సిపిఎం నాయకులుఘనగాని మల్లేష్,సూదగాని సత్య రాజయ్య,వడ్డేమాన్ బాలరాజు, మొరిగాడి మహేష్, మొరిగాడి అశోక్,అంజయ్య,ఎక్కాల్దేవ్ భాస్కర్ గొడుగు దాసు,మొరిగాడి రాజు ఘనగాని రాజు,గజ్జల నరసింహులు,బొప్పిడి యాదగిరి,ఎర్ర రాజు,మాదాని నవీన్,గొడుగు దాసు,దూసరి బిక్షపతి,కటకం సుదర్శన్,బండ సిద్ధులు,మహేష్,కూరెళ్ళ రవి తదితరులు పాల్గొన్నారు..

## భూముల నష్ట పరిహారం తేల్చే దాకా సర్వేకు సహకరించం



**సి కె న్యూస్ మంథని ఇంచార్జ్ (జ్యోతి కుమార్ కన్నూరి) జనవరి 12:**మంథని నియోజక వర్గం రామగిరి మండలంలోని బుధవారం పేట్, రాజాపూర్,ఆదివారంపేట గ్రామాలకు సంబంధించి మంచిర్యాల్ టు వరంగల్ గ్రీన్ ఫీల్డ్ హైవే నిర్మాణంలో భాగంగా కేంద్ర ప్రభుత్వం వ్యవసాయ భూములను సేకరించడానికి గెజిట్ జారీ చేసింది.

అయితే ప్రభుత్వ అధికారులు పలుమార్లు సర్వేలు కూడా నిర్వహించారు. రైతుల వ్యవసాయ బావులు ,బోరు బావుల మరియు పైపులై న్ల ఎస్టిమేషన్ల కొరకు రైతులను సంప్రదించగా మా యొక్క భూములు రెండు పంటలు పండే భూములని చాలా విలువైనవని అధికారులకు బదులిస్తూనే వాటి నష్టపరిహారం వివరాలు తెలియజేసిన తదనంతరం మాత్రమే ఎస్టిమేషన్లకు సహకరిస్తామన్నారు. మంథని ఎమ్మెల్యే, ఐటి మరియు పరిశ్రమల శాఖ మంత్రి శ్రీధర్ బాబు గతంలో పరిహారం విషయంలో రైతులకు న్యాయం చేయాలని ప్రధానికి లేఖ రాసారని రైతులు గుర్తు చేసారు.
ఈ కార్యక్రమంలో %=.ఔ.ా ూా.జు% శృతి, మండల ఆర్. ఐ. రాజబాబు, సర్పంచ్ పాశం ఓదెలు మరియు భూనిర్వాసిత రైతులు మాటేటి రవి,పుల్లెల సురేష్, ,కొక్కుల ఓదెలు,కన్నూరి లింగయ్య,మాటేటి శ్రీనివాస్, కావటి గట్టయ్య, భాషవేణ కొమురయ్య, కావటి మల్లిఖార్జున్ ,ఎల్లే శ్రీనివాస్, కాల్వ శ్రీనివాస్, సేగార్ల రాయమల్లు,పాశం కొమురయ్య తదితరులు పాల్గొన్నారు

## యువతకు స్ఫూర్తి స్వామి వివేకానంద..



**సి కె న్యూస్ మంథని ఇంచార్జ్ (జ్యోతి కుమార్ కన్నూరి) జనవరి 12:**ఈరోజు స్వామీ వివేకానంద జయంతి సందర్భంగా మంథని నియోజకవర్గం లోని ప్రభుత్వ జూనియర్ కళాశాల (బాయ్స్) నందు కళాశాల ప్రిన్సిపల్ కే.ఉష స్వామి వివేకానంద జయంతి వేడుకలను ఏర్పాటు చేసి వివేకానంద చిత్ర పటానికి పూల మాల వేసి ఘనంగా నివాళులు అర్పించడం జరిగింది ప్రిన్సిపల్ మరియు సిబ్బంది యువతను ఉద్దేశించి మాట్లాడుతూ స్వామి వివేకానంద జీవితాన్ని ఆదర్శంగా తీసుకొని మంచి సేవా కార్యక్రమాలు చేస్తూ అందరికీ ఆదర్శవంతంగా నిలవాలని కోరుకున్నారు
ఈ కార్యక్రమంలో కళాశాల ప్రిన్సిపాల్, లెక్చరర్స్ మరియు విద్యార్థిని, విద్యార్థులు పాల్గొన్నారు.

## కారు ఢీకొని ఇద్దరు యువకులు అక్కడికక్కడే మృతి



**సి కె న్యూస్ చేగుంట రిపోటర్ కొండి శ్రీనివాస్ జనవరి 12 :**చేగుంట మండల పట్టణ కేంద్రంలో రోడ్డు దాటడానికి ప్రయత్నిస్తున్న ఇద్దరు యువకులు వేగంగా వస్తున్న కారు ఢీకొని అక్కడికక్కడే మృతి చెందిన సంఘటన చేగుంట మండల కేంద్రంలో శుక్రవారం రాత్రి చోటుచేసుకుంది. విరాల్లోకి వెళితే బీహార్ రాష్ట్రానికి చెందిన ఇద్దరు యువకులు స్థానిక పరిశ్రమలో పనిచేస్తున్నారు. శుక్రవారం 44 నెంబర్ జాతీయ రహదారిపై రోడ్డు దాటుతుండగా కామారెడ్డి వైపు నుంచి హైదరాబాద్ వెళుతున్న కారు నంబర్ %ూూ 39 దీ% 5713 తో అతివేగంగా, అజాగ్రత్తగా ఢీకొనడంతో ఇద్దరు యువకులు అక్కడికక్కడే మృతి చెందారు. మృతి చెందిన ఇద్దరు యువకులు 25 నుంచి 30 సంవత్సరాలలోపు వయసు ఉంటుంది మృతుల్లో ఒకరిని షావాజ్ (28) సంవత్సరాలుగా గుర్తించారు. మరొకరిని గుర్తించాల్సి ఉంది. చేగుంట పోలీసులు ఘటనస్థలికి చేరుకొని కేసు నమోదు చేసి పోస్టుమార్టం నిమిత్తం మృతదేహాలను రామాయంపేట ప్రభుత్వ ఆసుపత్రికి తరలించారు.

## నేడు పలు అభివృద్ధి కార్యక్రమాలను ప్రారంభించనున్న మంత్రి దుద్దిల్ల శ్రీధర్ బాబు



**సి కె న్యూస్ మంథని ఇంచార్జ్ (జ్యోతి కుమార్ కన్నూరి) జనవరి 13:** నేడు మంథని నియోజకవర్గంలో మంత్రి శ్రీధర్ బాబు పర్యటించి పలు అభివృద్ధి కార్యక్రమాలను ప్రారంభించనున్నారు. అందులో భాగంగా రామగిరి మండలం కల్వచర్ల గ్రామంలోని, మంథని మండలం నాగారం గ్రామంలోని నూతన గ్రామపంచాయతీ భవనాలను, ప్రాథమిక ఆరోగ్య ఉప కేంద్రం, సిసి రోడ్డు, మంథని టౌన్ లో గంగాపురి వద్ద నూతనంగా నిర్మించిన %ూ=% సినిమా థియేటర్ ప్రారంభోత్సవ కార్యక్రమంలో పాల్గొంటారు
తదనంతరం మంథని టౌన్ లోని క్యాంప్ కార్యాలయంలో కళ్యాణ లక్ష్మి చెక్కులను పంపిణీ చేసి, జిల్లా కలెక్టర్ మరియు ఇతర అధికారులతో నియోజకవర్గ సమస్యలపై రివ్యూ నిర్వహించి మధ్యాహ్నం 1గంటకు కొయ్యూరు నుండి కాటారం మరియు మహాదేవపూర్ వరకు కాంగ్రెస్ పార్టీ ఆధ్వర్యంలో నిర్వహిస్తున్న విజయోత్సవ ర్యాలీలలో పాల్గొంటారని మినిస్టర్ పి.ఏ. చంద్రశేఖర్ ఒక ప్రకటనలో తెలిపారు.